ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పల్నాడు జిల్లా వార్తలు

5

శనివారం 5 జూలై 2025

3 జిల్లాలు.. లక్ష్యం రూ. 550 కోట్లు

గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు సంబంధించి ఈ ఏడాది కౌలు రైతులకు ఇవ్వాల్సిన వార్షిక రుణ పద్దును లీడ్‌బ్యాంక్ విడుదల చేసింది. ఈ ప్రకారం బాపట్ల జిల్లాలో రూ.200 కోట్లు, గుం టూరు జిల్లాలో రూ.170, పల్నాడు జిల్లాలో రూ.180 కోట్లను రుణాల రూపంలో అందించాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. కౌలు రైతులకు రుణాలు అందించే విషయంలో కొర్రీలు వేయడం తగదని, ఉదారంగా వ్యవహరించాలని వార్షిక రుణ పద్దు ప్రకటించే సమయంలోనే బ్యాంకర్లకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చింది. వార్షిక పద్దు తెరపైకి రావడంతో బ్యాంకులు అందించే రుణాలపై ఆశలు పెట్టుకుని కౌలు రైతులు సేద్యానికి సన్నద్ధమవుతున్నారు. అయితే గతం లోలా బ్యాంకులు మాయ చేస్తాయా కనికరిస్తాయా చూడాలి.

కౌలు కనికరిస్తారా?

సీసీఆర్‌సీ జారీలో జాప్యం


కౌలు రైతుల గుర్తింపు కోసం ప్రభుత్వం జారీ చేసే సీసీఆర్‌సీ కార్డులకు సంబంధించి అధికారులు లక్ష్యాలు ఘనంగా ప్రకటిస్తున్నారు. తీరా మంజూరు దగ్గరకు వచ్చేసరికి చతికిలపడుతున్నారు. ఈ ఏడాది బాపట్ల జిల్లాలో లక్ష సీసీఆర్‌సీ కార్డులను కౌలు రైతులకు అందించాలని వ్యవ సాయ శాఖకు ప్రభుత్వం లక్ష్యం విధించింది. ఇప్పటికి 18,000 కార్డులను మాత్రమే పంపిణీ చేశారు. గుం టూరు జిల్లాలో 55 వేలు, పల్నాడు జిల్లాలో 68 వేలు కార్డులు అందించాల్సి ఉండగా అంతులేని జాప్యం జరుగుతుంది.

- ఖరీఫ్ రుణ లక్ష్యాలు అధిగమిస్తారా
- బ్యాంకర్లపై ఆశతో సాగుకు కౌలు రైతులు
- నిర్దేశించిన గత రుణ లక్ష్యాలు చేరుకోని బ్యాంకులు
- వేలల్లో సీసీఆర్‌సీ కార్డులు.. రుణాలు అంతంతే
- బ్యాంకర్ల వార్షిక పద్దులో గత గణాంకాలన్నీ తీసికట్టు
- ఈ ఏడాదైనా కౌలు రైతులకు న్యాయం జరిగేనా



(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

వ్యవసాయ భూమి ఒకరిదైతే సాగు చేసేది కౌలురైతు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సాగు చేసే కౌలు రైతుకు సహకారం ప్రకటనలకే పరిమితమవుతోంది. ప్రధానంగా రుణాల విషయంలో బ్యాంకుల నుంచి కౌలురైతులకు సహకారం అందడంలేదన్న విమర్శలున్నాయి. ఏటా ప్రభుత్వం ఘనంగా వార్షిక పద్దు ప్రకటిస్తున్నా.. క్షేత్ర స్థాయిలో అది అమలు కావడం లేదు. ప్రభుత్వ ప్రకటన చూసి ఆశగా బ్యాంకులకు వెళ్లే కౌలు రైతులకు నిరాశే ఎదురవుతోంది. ఈ క్రమంలో ఈ ఏడాది బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాలకు సంబంధించి వార్షికపద్దును ఇప్పటికే లీడ్ బ్యాంకు వర్గాలు విడుదల చేశాయి. రుణ లక్ష్యాల్లో 7 నుంచి పది శాతం వరకు కౌలు రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. ఈ పరిస్థితుల్లో ఖరీఫ్‌లో అయినా న్యాయం జరుగుతుందని ఆశలు (మిగతా 8వ పేజీలో)



● సాగుకు సిద్ధం చేసిన పొలం



కలెక్టరేట్ రోడ్డు మార్జిన్‌లో నిర్మిస్తున్న షాపు

ఆక్రమించుకో.. అద్దెకిచ్చుకో

- అధికార పార్టీ అండతో బరితెగింపు
- నరసరావుపేట కలెక్టరేట్ రోడ్డులో ఆక్రమణలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

అధికారం మనది.. మనల్ని అడిగేదెవరూ అన్న రీతిలో నరసరావుపేటలో అక్రమార్కులు బరితెగిస్తున్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ఎందుకు అనుకున్నారో ఏమో ఏకంగా కలెక్టరేట్ రోడ్డుపైనే అక్రమార్కులు కన్నేశారు. కలెక్టర్, జేసీ తదితర జిల్లా అధికారులు నిత్యం ఆ రోడ్డులోనే రాకపోకలు సాగిస్తుంటారు. అయినా ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట రోడ్డు మార్జిన్‌ను కబ్జా చేశారు. ఈ స్థలంలో దుకాణాలు నిర్మించి అద్దెలకు ఇచ్చారు. నెల వారీగా రూ.వేలల్లో వసూలు చేసుకుని జేబులు నింపుకుంటున్నారు. కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలోని ఆక్రమణలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అక్రమార్కుల పంచన చేరిపోయారన్న విమర్శలున్నాయి. అధికార పార్టీకి చెందిన కొందరి నేతల సహకారంతోనే ఆక్రమణలు జరిగినట్లు సమాచారం.



కలెక్టరేట్ రోడ్డు మార్జిన్‌లో అక్రమ నిర్మాణాలు

పట్టాదారు పుస్తకాల పంపిణీకి సిద్ధం

నరసరావుపేట రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో రీ - సర్వే జరిగిన గ్రామాల్లో రైతులకు భూయాజ మాన్య హక్కు పత్రాలు , పట్టాదారు పాస్ పుస్తకాల పం పిణీకి సర్వం సిద్ధం చేసినట్లు జేసీ సూరజ్ ధనుంజయ్ గనోరే తెలిపారు. జిల్లాలో మొత్తం తొమ్మిది మండలాల పరిధిలో 47,265 భూమి యాజమాన్య హక్కు పత్రాలు, పట్టాదారు పాస్ పుస్తకాలను సిద్ధం చేశామన్నారు. యడ్లపాడు, చిలకలూరిపేట, నకరికల్లు, నాదెండ్ల, నరసరావుపేట, నూజెండ్ల, పెదకూరపాడు, రొంపిచర్ల, శావల్యాపురం మండలాల పరిధిలో రైతులకు వీటిని అందజేస్తామన్నారు.



పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జేసీ సూరజ్

పింగళికి నివాళులు

స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టరేట్‌లో జేసీ సూరజ్‌గనోరే నివాళి అర్పించారు.

రైతుల్లేని బజార్లు

దళారుల రంగ ప్రవేశం

- ఖాళీగా దుకాణాల దర్శనం
- ఆదరణ కోల్పోతున్న రైతుబజార్లు
- కానరాని సంచార వాహన రైతు బజార్లు

పొన్నూరుటౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పొలం నుంచి వినియోగదారులకు కూరగాయలు అందిస్తున్న.. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వినియోగదారులకు తక్కువ ధరకు రైతులే విక్రయించే ఉద్దేశంతో నెలకొల్పిన రైతుబజార్లు నానాటికీ ప్రాభవం కోల్పోతున్నాయి. ప్రస్తుతం పేరుకు రైతుబజార్లు ఉన్నా అక్కడ రైతులు కానరావడంలేదు. ఇక బహిరంగ (మిగతా 8వ పేజీలో)



● పొన్నూరు రైతు బజారులో ఖాళీగా ఉన్న షాపులు

రైల్వేస్టేషన్లలో డిస్‌ప్లే బోర్డులకు రూ. 5.04 కోట్లు
● టెండర్ల ప్రక్రియ ప్రారంభించిన రైల్వే శాఖ

నేడు జాతీయ లోక్ అదాలత్

కార్యాలయాలకు దారేదీ? 6

ఒకే ఆధార్‌పై 150 విద్యుత్ మీటర్లు

నాలుగేళ్లుగా పథకాలకు కుటుంబం దూరం.. 8

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● మలేరియా మాసోత్సవాల తనిఖీలో డీఎంహెచ్‌వో



ఉన్నవలో మురుగు కాల్వను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ రవి

యడ్లపాడు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని డీఎంహెచ్‌వో డాక్టర్ రవి ఆదేశించారు. జాతీయ మలేరి యా వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్‌తో కలిసి శుక్రవారం మండలంలోని ఉన్నవ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలో ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమం అమలు జరుగుతున్న తీరును వారు పరిశీలించారు. గ్రామంలో ఎవరికైనా మలేరియా, డెంగ్యూ వ్యాధులు సోకాయా అని విచారించారు. దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నదీ లేనిదీ విచారించారు. కాల్వల్లో దోమల ఉధృతి, మురుగునీరు పారుదల తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీకి చేరుకుని, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలతో సమావేశమై వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ భరద్వాజ, సీహెచ్‌వో పున్నారావు, ఎంపీహెచ్‌ఎస్ రాజశేఖర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కొండపైకి 40 ప్రత్యేక బస్సులు

తొలిఏకాదశి తిరుణాళ్లకు ఏర్పాట్లు

వినుకొండటౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వినుకొండ కొండపై వేంచేసియున్న శ్రీరామ లింగేశ్వరస్వామి తిరుణాళ్లకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సోమవారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా కొండకు వచ్చే భక్తులకు వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ నుంచి 40 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీఎం నాగేశ్వ రరావు తెలిపారు, పెద్దలకు రూ.40, పిల్లలకు రూ.20 టికెట్ వసూలు చేస్తామన్నారు. తిరు ణాళ్ల సందర్భంగా జరుగుతున్న విద్యుత్ పనులను ట్రాన్స్‌కో ఈఈ రాంబొట్ల శుక్రవారం పరిశీలించారు. గతంలో కొండపై నిర్మించిన విద్యుత్ పోల్స్ స్థానంలో పొడవైన సిమెంట్ పోల్స్ నిర్మించినట్లు తెలిపారు. కొండకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈ పిచ్చయ్య, దేవదాయశాఖ ఈవో సుధాకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు పత్తి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



కొండపై పనులను పరిశీలిస్తున్న ట్రాన్స్‌కో ఈఈ రాంబొట్ల




చెన్నాయపాలెంలో ఇంటింటికి తిరిగి పథకాలు వివరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, జంగా కృష్ణమూర్తి, తదితరులు

హామీలన్నీ నెరవేర్చేందుకు కృషి

ప్రజల గోడు పట్టించుకోని గత పాలకులు ● ఇంటింటికి టీడీపీలో ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి

పిడుగురాళ్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ టీడీపీలో భాగంగా శుక్రవారం చెన్నాయపాలెంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు ఐదేళ్ల పాలనలో దోచుకోవడం.. దాచుకోవడం తప్ప ప్రజల గోడు పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఐదేళ్లలో కాల్వల ఆధునికీకరణ పట్టించుకోకపోగా పనులు చేయకుండా రూ.కోట్లు దండుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాల్వల ఆధునికీకరణ చేయించడంతో ప్రస్తుతం దిగువ భూములకు సాగునీరు అందుతుందన్నారు. మైనర్ కాల్వల మరమ్మతులు రెండు నెలల్లో పూర్తి చేయిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో చేయాల్సిన అభివృద్ధి ప్రణాళికపై వచ్చే వారం అధికారులతో మండలాల వారీగా సమీక్ష నిర్వహిస్తానన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుకోవాలని తాను చెబుతుంటే వైసీపీ నేతలేమో రపా రపా అనడటం దేనికి సంకేతమన్నారు. టీటీడీ సభ్యుడు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు కూటమి ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసీపీ నేతలు పరిమితికి మించి అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేశారన్నారు. అలాంటివారు ఇప్పుడు నీతి వాక్యాలు వల్లించడం సిగ్గుచేటన్నారు. తల్లికి వందనం పథకం ఎంతో మేలు జరిగిందని, చంద్రబాబు ఏడాది పాలన భేషుగ్గా ఉందని పలువురు మహిళలు నేతలకు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామస్తులు నేతలకు పూలతో స్వాగతం పలికారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ లావు, వేదికపై కలెక్టర్లు నాగలక్ష్మి, అరుణ్‌బాబు

ఎత్తిపోతలను పట్టించుకోరా?

నిర్వహణపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యేలు

- 201 పథకాలకు ఏపీఎస్ఐడీసీలో ఒక్క అధికారి
- కల్తీ విత్తనాలు, పురుగు మందులపై ప్రశ్నల వర్షం
- వాడివేడిగా సాగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

గుంటూరు సిటీ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వందల కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకాలు మూలనపడేశారు. గత ఐదేళ్లలో కనీస మరమ్మతులకు నోచుకోలేదు. పాలకుల నిర్లక్ష్యం వ్యవసాయ రంగానికి పెనుశాపంగా మారింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 201 ఎత్తిపోతల పథకాలు ఉంటే ఏపీఎస్ఐడీసీలో పర్యవేక్షణ అధికారి ఒక్కరేనా.. అంటూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజ మెత్తారు. శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. ఎమ్మెల్యేలు ఎత్తిపోతల పథకాల నిర్వహణపై ధ్వజమెత్తారు. ఎత్తిపోతల పథకాలకు సంబంధించి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అడిగిన ప్రశ్నకు మూడు జిల్లాల వ్యవసాయ అధికారులు సమాధానం చెప్పలేక నీళ్లనమిలారు. నీటి సంఘాలు రాజకీయ నేతలకు ఆదాయ వనరులుగా మారాయని ఆరోపించారు. ఏపీఎస్ఐడీసీ అధికారులు మాట్లాడుతూ 201 ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే జెర్రివాగు, పేటసన్నెగండ్ల, అనుపు (మిగతా 8వ పేజీలో)

50 ఏళ్ల కల.. వరికెపూడిసెల : శ్రీకృష్ణ దేవ రాయలు

పల్నాడును సస్యశ్యామలం చేసే 50 ఏళ్ల కల వరికెపూడిసెల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. అటవీశాఖకు రూ.14.8 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కేంద్రం నుంచి రూ.1800 కోట్లు విడుదల చేయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టీనా, శాసనసభ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లు నాగలక్ష్మి, అరుణ్‌బాబు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, ధూళిపాళ్ల నరేంద్ర,నక్కా ఆనందబాబు, భాష్యం ప్రవీణ్, డీసీసీబీ డీసీఎంఎస్ చైర్మన్లు మక్కెన మల్లికార్జునరావు, వడ్రాణం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జీడీసీసీబీ మాజీ చైర్మన్ నల్లపాటి మృతి


నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు(ఫైల్)

నరసరావుపేట టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జీడీసీసీబీ మాజీ చైర్మన్ నల్లపాటి శివరామ చంద్రశేఖరరావు(84) శుక్రవారం మృతి చెందారు. నరసరావుపేట మండలం జొన్నగడ్డకు చెందిన ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాదులో తుదిశ్వాస విడిశారు. భార్య ప్రమీల రెండున్నర సంవత్సరాల క్రితం గతించారు. నల్లపాటి శివరామ చంద్రశేఖరరావుకు రామచంద్రప్రసాదు, వంశీ మోహన్ ఇద్దరు కుమారులు. రామచంద్ర ప్రసాదు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉన్నారు. వంశీ మోహన్ అమెరికాలో ఉంటున్నారు. నల్లపాటి శివరామచంద్రశేఖరరావు తండ్రి నల్లపాటి వెంకటేశ్వర్లు చౌదరి శాసనమండలి సభ్యులుగా వ్యవహరించారు. ఆంధ్ర తొలి స్పీకర్ నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి ఆయన పెదనాన్న. టీడీపీ నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించిన నల్లపాటి నరసరావుపేట జెడ్పీటీసీ సభ్యులుగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది, రికార్డు సృష్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌గా 2007లో పనిచేశారు. అత్యక్రియలు శనివారం నరసరావుపేట మండలం జొన్నలగడ్డలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

మద్యం మత్తులో డ్రెయినేజీలో పడి మృతి

బాపట్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని విజయకృష్ణ థియేటర్ సమీపంలోని డ్రెయినేజీలో నాగల కృష్ణ (37) అనే వ్యక్తి పడి చనిపోయినట్లు పట్టణ సీఐ ఆర్.రాంబాబు శుక్రవారం తెలిపారు. మద్యం మత్తులో తూలి డ్రెయిన్‌లో బోర్లగా పడటం వల్ల మృతి చెందాడని, మృతుడు నెల్లూరులోని చౌడుగారి తోట నివాసి అని వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఎస్సై చంద్రావతి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

దేవదాయ ఆస్తుల రికార్డులు పక్కాగా ఉండాలి

● రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్


మాట్లాడుతున్న ఆర్‌జేసీ చంద్రశేఖర్ ఆజాద్

పెదకాకాని, జూలై 4(ఆంధ్రజ్యోతి): దేవదాయశాఖకు సంబంధించిన ఆస్తులకు రికార్డు పక్కాగా ఉండాలని ఆ శాఖ తిరుపతి రీజినల్ జాయింట్ కమిషనర్ (ఆర్‌జేసీ) చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. శుక్రవారం పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలోని కల్యాణ మండపంలో గుంటూరు, పల్నాడు జిల్లాల దేవస్థాన కార్యనిర్వహణాధికారులతో దేవదాయ శాఖ భూములపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవస్థాన భూముల ప్రాపర్టీ రిజిష్టర్లు, రెవెన్యూ రికార్డులు వెబ్ ల్యాండ్ అడంగల్, 1బీలో నమోదు చేయించాలన్నారు. దేవస్థానాల సర్వీస్ ఈనామ్ భూములు ఈనామ్-బీ రిజిస్టర్, ఆర్ఎస్ఆర్ ప్రకారం ఉండాలన్నారు. భూ ఆక్రమణలపై ఆర్ఆర్ చట్టం ప్రకారం ఆర్డీవోలకు అప్పీలు చేయాలని సూచించారు. దేవస్థాన భూముల లీజు/లైసెన్స్ ఆమోదం ఉత్తర్వులు, ఇప్పటి వరకు సెక్షన్ 83కింద జారీ చేసిన తొలగింపు నోటీసులు, సామూహిక ఆక్రమణల స్థితి తదితరాల సమీక్షించారు. దేవస్థానం ఆస్తులు కాపాడాల్సిన బాధ్యత ఈఓలదేనని చంద్రశేఖర్ ఆజాద్ స్పష్టం చేశారు. గుంటూరు జోన్ ఉప కమిషనర్ కామినేని బసవేశ్వర శ్రీనివాసరావు, పెదకాకాని శివాలయం ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్, గుంటూరు జిల్లా ఏసీ మాధవి, పల్నాడు డీఈవో అచ్యుత్, సహాయ కమిషనర్లు సుభద్ర రేఖ, రెండు జిల్లాల ఈఓలు, మేనేజర్లు పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శుక్రవారం నాటికి 521.90 అడుగులు ఉంది. ఇది 152.76 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ 900 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 900 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 52,067 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారిగా డాక్టర్ మద్దినేని

● ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం


డాక్టర్ మద్దినేని సుధాకర్

గుంటూరు (విద్య), జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ఎస్ అధికారిగా డాక్టర్ మద్దినేని సుధాకర్ నియమితులయ్యారు. గుంటూరులోని చౌడవరం ఆర్.వి.ఆర్ అండ్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో 30 ఏళ్లుగా మేథమెటిక్స్ విభాగంలో ఆయన అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. 23 సంవత్సరాల నుంచి కళాశాల ఎన్.ఎస్.ఎస్, జిల్లా అధికారిగా సేవలు అందిస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, పురస్కారాలు అందుకున్నారు. యూనివర్సిటీ, రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమ ఎన్.ఎస్.ఎస్. అధికారిగా, జాతీయ స్థాయిలో ఇందిరా గాంధి ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్‌గా భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నుంచి అవార్డు అందుకున్నారు. డాక్టర్ మద్దినేని జె.కె.సి కళాశాల, ఐఐటీ బాంబే, ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 17.27 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా 3,600 క్యూసెక్కుల నీరు, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, మొత్తం నాలుగు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.70 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	104, 112, 123
చికెన్ విత్ స్కిన్(కిలో)	200.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	210.00

కార్యాలయాలకు దారేదీ?



జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం ప్రాంగణంలో ఆక్రమణలు, దుకాణాల ముందు బైకుల పార్కింగ్..

● ప్రైవేట్ మార్కెట్‌లా జిల్లా అధికారుల కార్యాలయాలు
● కుచించుకుపోతున్న కలెక్టరేట్ ప్రాంగణం
● దుకాణాలు, బడ్డీకొట్లతో తప్పని ఇబ్బందులు

గుంటూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): డాక్యుమెంట్ రైటర్లు, నోటరీలు, ఈ-స్టాంపుల విక్రేతలు, జిరాక్స్ సెంటర్ల ఆక్రమణలతో డీఈవో, జిల్లా రిజిస్ట్రార్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కార్యాలయాలున్న ప్రాంగణం కుంచించుకుపోయింది. వీళ్ల వద్దకు వచ్చే టూవీలర్లు, కార్లతో అధికారులు, ఉద్యోగులు తమ వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేసుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఎవరికి వారు ఇష్టారాజ్యంగా బడ్డీ బంకులు, సంచార వాహనాలు ఏర్పాటు చేసుకున్నారు. రెవెన్యూ భవన్‌లో ఒక చిన్న షాపు అద్దెకు తీసుకుని, దానికి అనుబంధంగా ఎంతకావాలంటే అంత స్థలంలో షెడ్లు వేసి ఆక్రమించుకొంటున్నారు. జిల్లా ఉన్నతాధికారుల కళ్లెదుటే ఈ ఆక్రమణలు ఉన్నా ఎవరూ వాటిని పట్టించుకోవడం లేదు.

ఒక ప్రహరీతో విభజన..

ఒకప్పుడు కలెక్టరేట్ ప్రాంగణం సువిశాలంగా ఉండేది. వాహనాల పార్కింగ్‌కు ఎలాంటి కొదవ ఉండేది కాదు. అలాంటిది గతంలో ఇక్కడ పని చేసిన ఒక డీఆర్‌వో తన నివాసానికి అడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని కలెక్టరేట్ ప్రాంగణాన్ని విభజించారు. దాంతో డీఈవో, రిజిస్ట్రార్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కార్యాలయాలు కలెక్టరేట్ ప్రాంగణం నుంచి ఒక ప్రహరీతో వేరు అయ్యాయి. ఆ తర్వాత రెవెన్యూ భవన్‌ని నిర్మించారు. ఇలా విభజన చేయడం వల్ల కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్‌వో, ఏవో ఇటువైపు చూసే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో స్థలం కనిపిస్తే చాలు రాత్రికి రాత్రి ఏదో ఒక బడ్డీ దుకాణాన్ని అక్కడ ఏర్పాటు చేసేస్తున్నారు. ప్రవేశ ద్వారం మొదలుకొని అనేక ఆక్రమణలు ఇక్కడ వెలిశాయి. కొందరైతే అదేదో వారి సొంత స్థలం అన్నట్టుగా శాశ్వత కట్టడాలు కూడా నిర్మించేసుకొన్నారు. ఎవరూ అభ్యంతరం పెట్టకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది.

హడావుడి చర్యలే..

ఏదైనా పని మీద, ఇన్‌స్పెక్షన్ కోసం ఈ మూడు కార్యాలయాలు ఉన్న ప్రాంగణానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వాహనాలు రావాలన్నా ఇబ్బందికరమే. ఏ ఒక్కరి అజమాయిషి లేకపోవడం వల్లే ఇలా ఆక్రమణలు వెలిశాయన్నది బహిరంగ రహస్యం. గతంలో ఒకటి, రెండు సార్లు ఆక్రమణలను జిల్లా యంత్రాంగం తొలగించినా, ఆ తర్వాత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టకపోవడంతో మరిన్ని ఆక్రమణలు పుట్టుకొచ్చాయి. ఈ ప్రాంగణం చూస్తే ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నట్టుగా కనిపించదు. అదేదో మార్కెట్ ఉందన్న భావన కలుగుతుంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ తగిన చర్యలు చేపట్టాలని వివిధ వర్గాలు కోరుతున్నాయి.

31,653 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 27,878 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 31,653 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 3,750 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9700	11200
334	9500	13000	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	10000	13200	334	9500	13000
273	---	----	నెంబరు. 5	10000	13300
341	10000	13500	273	---	---
4884	----	----	341	10000	13400
సూపర్ 10	----	----	4884	10000	12200
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	13800	తేజ	10000	13500
షార్క్-1	---	---	బ్యాడిగి	10000	12600
బ్యాడిగి	10000	12600	దేవనూరు డీలక్స్	-----	---
దేవనూరు డీలక్స్	10000	12400	తాలుకాయలు	4500	7000

దేశంలోనే తల్లికి వందనం అద్భుతమైన పథకం

● పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి


మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి, పక్కన ఎమ్మెల్యే యరపతినేని, జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి, జంగా కృష్ణమూర్తి

పిడుగురాళ్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి): దేశ చరిత్రలో తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో ఒకే రోజు రూ.10 వేల కోట్లు జమచేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని రాష్ట్ర విద్యుత్ శాఖ, పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పిడుగురాళ్ల ఆర్‌అండ్‌బీ బంగ్లాలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఏడాది పాలనలో చంద్రబాబునాయుడు నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో ఇంటింటికి వెళ్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా పింఛన్ల పెంపు, తల్లికి వందనం పథకాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. జగన్ ఇద్దరికి అనిచెప్పి ఒక్కొక్కరికే తల్లికి వందనం నిధులు జమచేయడం జరిగిందన్నారు. అలాంటి జగన్‌ను రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో మంత్రి పేర్కొన్నారు. జగన్ పాలనలో చేసిన అప్పులు తీర్చేందుకు, సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వానికి కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ.. ఏ పథకాన్ని నిలుపుచేయడం లేదని స్పష్టం చేశారు. అన్ని పథకాలతో పాటు మరికొన్ని పథకాలను కూడా అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంతో ఒక్కో నియోజకవర్గానికి 10 వేల కనెక్షన్లు ఇస్తున్నామని, ఈ పథకం ద్వారా విద్యుత్ ఆదా చేయడంతో పాటు మిగులు విద్యుత్‌ను విద్యుత్ శాఖ కొనుగోలు చేస్తుందన్నారు. దీపం పథకం నగదు ఖాతాలలో జమకావడం కొన్నిచోట్ల ఆలస్యమైనా త్వరలో అవి కూడా జమ అవుతాయని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. వ్యవసాయానికి 7 గంటలు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని, ప్రతి ఏడాది 6 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందన్నారు. ఈ ఏడాది 70 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని, నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు అవసరమైన ప్రతిచోట విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని సన్నగిల్లబోనివ్వమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని, పింఛన్ పెంపు చేయడంతో పాటు 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందజేస్తున్నామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి కొండంత పేరుకుపోయిందని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంతో పాటు మరికొన్ని కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. టీటీడీ సభ్యులు జంగా కృష్ణమూర్తి, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, తురకా వీరస్వామి పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్లలో డిస్‌ప్లే బోర్డులకు రూ. 5.04 కోట్లు

● టెండర్ల ప్రక్రియ ప్రారంభించిన రైల్వే శాఖ

గుంటూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని పలు రైల్వేస్టేషన్‌లలో వివిధ రకాల డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటుకు రైల్వే శాఖ రూ.5.04 కోట్ల నిధులు మంజూరు చేసింది. డివిజన్ పరిధిలోని ఎనిమిది ప్రధాన రైల్వే స్టేషన్లలో కోచ్ ఇండికేటర్ బోర్డులు, ట్రైన్స్ ఎట్ ఏ గ్లాన్స్ తదితర బోర్డులను ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం టెండర్ల ప్రక్రియని ప్రారంభించింది. ఈ నెల 22వ తేదీ లోపు టెండర్లు ఖరారు చేసి, ఏడాది వ్యవధిలోనే వీటిని ఏర్పాటు చేస్తుంది. రేపల్లె, మాచర్ల, మిర్యాలగూడ, నంద్యాల, గిద్దలూరు, కంభం, కురిచేడు రైల్వేస్టేషన్లలో ఈ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు అవుతాయని రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. దీని వల్ల ఏ బోగి ఎక్కడికి వచ్చి ఆగుతుందనేది ప్లాట్‌ఫాం ఉన్న ఇండికేషన్ బోర్డులలో తెలిసిపోతుంది. అలానే రైలు రాకపోకల సమయం తెలిపే.. ఎల్ఈడీ బోర్డులను కూడా ఏర్పాటు చేస్తారు.

నడికుడి - శ్రీకాళహస్తి.. ఎఫ్ఎల్ఎస్ రీవ్యాలిడేషన్


నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలు మార్గంలో ఫైనల్ లోకేషన్ సర్వేని రీవాలిడేషన్ చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ నూతన రైలు మార్గంలో పామూరు - అట్లూరుపాడు సెక్షన్ మధ్య 132 కిలోమీటర్ల దూరం ఉంది. కొన్ని కోర్టు కేసుల కారణంగా పనులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో దశాబ్దం క్రితమే జరిగిన ఎఫ్ఎల్ఎస్‌కు సంబంధించిన డేటాని తీసుకుని ఇప్పుడు యూఏవీ డ్రోన్ వీడియోగ్రఫీతో వాలిడేషన్ చేస్తారు. దీని వల్ల అప్పటికి, ఇప్పటికి గ్రౌండ్ లెవల్‌లో ఏమైనా మార్పులు జరిగాయా అన్నది, అప్పట్లో లేని నిర్మాణాలు ఈ పదేళ్లలో ఏమైనా జరిగి ఉంటే ఇట్టే తెలిసిపోతుంది. అలానే భూమి ఆక్రమణలు జరిగితే.. వెలుగులోకి వస్తాయి. ఇందుకోసం రూ.1.85 కోట్లను రైల్వే శాఖ వెచ్చించబోతోంది. ఈ ఎఫ్ఎల్ఎస్ రీవాలిడేషన్‌ని ఆరు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొంది. ఈ రీవాలిడేషన్ పూర్తి అయితే రైల్వేకు నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలు మార్గం పూర్తి చేసేందుకు ఏ విధంగా ముందుకెళ్లాలనే దానిపై ఒక స్పష్టత వస్తుంది.

మంతెన ఆశ్రమంలో యువకుడి ఆత్మహత్య

తుళ్లూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : అమరావతి రాజధాని ప్రాంతంలోని వెంకటపాలెం గ్రామ పరిధిలో గల మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమంలో గురువారం రాత్రి యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన భూపతి (23) ఆరు నెలల క్రితం ఇంటర్న్‌షిప్ కోసం ఆశ్రమానికి వచ్చాడు. ఇతనితోపాటు మరో 40 మంది కూడా వచ్చారు. ఆశ్రమంలోని రెండవ ఫ్లోర్‌లో ఉంటున్న భూపతి ఫ్యాన్‌కి టవల్‌తో ఉరేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ప్రేమించిన యువతికి తాను ఉరేసుకుంటున్నట్టు ఫోన్ చేసి భూపతి చెప్పాడు. మృతునితో పాటు వచ్చిన వారికి ఈ విషయాన్ని ఆ యువతి చెప్పింది. దీంతో వారు గదికి వెళ్లి చూడగా అప్పటికే ఉరేసుకొని మృతి చెందినట్టు తుళ్లూరు ఎస్ఐ కలగయ్య తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్‌కు తరలించారు. పోస్టుమార్టం అనంతరం బంధువులకు భూపతి మృతదేహాన్ని శుక్రవారం అప్పగించినట్టు ఎస్ఐ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ, భూపతి మృతదేహం

విద్యుదాఘాతంతో.. లైన్‌మెన్ గాయాలు


క్షతగాత్రుడు గోపీ

వేమూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బలిజేపల్లి గ్రామంలో లైన్‌మెన్ రాజోలు గోపి విద్యుదాఘాతానికి గురయ్యాడు. గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడంతో పోల్ ఎక్కి మరమ్మతులు చేస్తున్నాడు. అయితే విద్యుత్ సరఫరా ఉండటం వల్ల షాక్‌కు గురైన గోపి తీగలపైనే పడిపోయాడు వేలాడుతున్న లైన్‌మెన్‌ను చూసిన గ్రామస్థులు చూసి కర్రల సాయంతో అతనిని కొట్టి కిందకి పడవేశారు. ఈ సందర్భంలో అతని రెండు చేతులకు తీవ్రంగా గాయాలయ్యాయి. స్పృహ తప్పి పడిపోయిన లైన్‌మెన్‌కు ప్రథమ చికిత్స అందించారు. ఎడమ చేతకి తీవ్రంగా గాయాలు కావడంతో ట్రాన్స్ కో అధికారులు మెరుగైన వైద్యం కోసం గుంటూరు ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. దీనిపై ఏఈ గోపిని వివరణ కోరగా మరమ్మతుల కోసం పోల్ ఎక్కే సమయంలో సప్లై.. ఆపి ఎక్కడం జరిగిందన్నారు. అయితే పైకి ఎక్కి మరమ్మతులు చేస్తున్న సందర్భంలో విద్యుత్ సరఫరా అయ్యిందని చెప్పారు. దీనిపై డీఈ ప్రత్యేక విచారణ నిర్వహిస్తున్నట్లు వివరించారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

గుంటూరు(లీగల్), జూలై 4(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కక్షిదారులు తమ వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకొని లబ్ధి పొందాలని పేర్కొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, పార్టీషన్, ప్రో నోటు దావాలతో పాటు.. రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం కొన్ని ఎక్సైజ్ కేసులు, మోటార్ వాహన ప్రమాద బీమా, చెక్ బౌన్స్, భూ సేకరణకు సంబంధించి నష్టపరిహారం, ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కక్షిదారులు, పోలీస్, బ్యాంక్, ఇన్సూరెన్స్ కంపెనీల అధికారులు, న్యాయవాదులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ మార్గంలో పరిష్కారానికి సహకరించాలని కోరారు. ముఖ్యంగా సివిల్ కేసులలో అప్పీల్, చెక్కు బౌన్స్ కేసులు ఎక్కువగా రాజీ చేసే దిశగా కక్షిదారులకు ఆయన పిలుపునిచ్చారు.



నాగవరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

సుపరిపాలన కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం

● ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

క్రోసూరు, జూలై 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సుపరిపాలన కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నాగవరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. గత సంవత్సర కాలంలో ప్రభుత్వం అందజేసిన పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మహిళలందరికీ మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందుతున్నాయా? లేదా?, పింఛన్‌లు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా?, తల్లికి వందనం నగదు అకౌంట్లలో పడ్డాయా? లేదా? అని ఇంటింటికి తిరిగి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి సమాన దిశలో అమలు చేస్తున్నామని తెలిపారు. ఆయన వెంట మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ వల్లాల సుభాషిణి, టీడీపీ నాయకులు మొగల్ జాన్, తోకా వెంకటరావు, దుద్దుల యోహాన్, నలజాల కోటేశ్వరరావు, నలజాల సదాశివరావు, వేగుంట రాణి, మాజీ ఎంపీపీ అనుముల వెంకట రామిరెడ్డి, నాగవరం గ్రా టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



కలెక్టర్ అరుణ్‌బాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, భాష్యం ప్రవీణ్

సత్తెనపల్లి/పెదకూరపాడు, జూలై 4(ఆంధ్రజ్యోతి): గుంటూరులో శుక్రవారం జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి గురించి పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుతో చర్చించారు.

రిటైర్డు జడ్జి మృతి



చార్లెస్ రాజేంద్ర (ఫైల్)

దాచేపల్లి, జూలై 4(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో వివిధ జిల్లాల్లో జిల్లా మెజిస్ట్రేట్‌గా పని చేసి పదవీ విరమణ చేసిన వేల్పుల చార్లెస్ రాజేంద్ర(79) శుక్రవారం వృద్ధాప్యంతో మృతి చెందారు. పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ ఇరికేపల్లి ఆయన స్వగ్రామం. హైదరాబాద్ హైకోర్టులో రిక్రూట్‌మెంట్ బోర్డు చీఫ్‌గా పని చేశారు. ఆయన భార్య ఎస్తేర్ రాణి రెండేళ్ల క్రితం మృతి చెందారు. ఈయన ఇద్దరు కుమారుల్లో ఇటీవలే ఒకరు మృతి చెందాడు. ఈయన మరణ వార్త తెలుసుకున్న టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి, కుటుంబసభ్యులను పరామర్శించారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

ఈ నెల 5వ తేదీన గురజాల కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి ఆర్ శరత్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్‌లో క్రిమినల్, సివిల్, చెక్కు బౌన్స్, మోటారు వాహనాల ప్రమాదాలు, రెవెన్యూ, బ్యాంక్, కుటుంబ సంబంధ వివాదాలు, ముందస్తు వ్యాజ్యాల రాజీ మార్గాల కేసులు పరిష్కరిస్తారన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.

ఆర్టీసీ డిపో ఎదుట కార్మికుల నిరసన

పిడుగురాళ్ల, జూలై 4(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం పిడుగురాళ్ల డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఎర్రరిబ్బన్‌లు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులందరికీ ఆరేళ్లుగా పెండింగ్‌లో వున్న పదోన్నతులు వెంటనే ఇవ్వాలని, ఖాళీగా వున్న సిబ్బంది నియామకానికి అనుమతులివ్వాలని యూనియన్ నేతలు కోరారు. కార్యక్రమంలో కె శ్రీనివాసరావు, దస్తగిరి, సుశీల, బంగారం శ్రీనివాసరావు, అమీర్ అంజాద్, రామారావు, రాజారావు, కమిటీసభ్యులు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి: ఆర్టీసీలో నెలకొన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సత్తెనపల్లి డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, సభ్యులు భోజన విరామ సమయంలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.కార్యక్రమంలో డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఎన్‌టీకే సాహెబ్, కార్యదర్శి జీ భాస్కర్, ట్రెజరర్ జవహార్, సీసీఎస్ ఏసయ్య, డిపో ఉపాధ్యక్షుడు హుస్సేన్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్

మాచర్ల రూరల్, జూలై 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చిమటా వెంకటేశ్వర్లు, రాజారావు, వి.నాగరాజు, దొడ్డా శ్రీనివాసరావు, జి.పుల్లారెడ్డి, కె.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీలో మాక్‌డ్రిల్

మాచర్లటౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీని శుక్రవారం ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆర్ త్రినాథరావు సందర్శించి మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల సమయంలో ఫ్యాక్టరీలో సిబ్బంది, కార్మికుల మధ్య సమన్వయం తెలుసుకోవడానికి ఈ మాక్‌డ్రిల్ ఉపయోగపడుతుందన్నారు. ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ తెనాలి రాజు, కేసీపీ యూనిట్ హెడ్ వెంకటరమణ, ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం

● ప్రతి ఎకరాకు సాగు నీరు అందజేస్తాం
● ఇప్పటికే రూ.800కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు
● ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



మాచవరం: జేసీబీతో మైనర్ కాలువ పనులు చేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని తదితరులు

మాచవరం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, దీనిలో భాగంగానే సాగు అవసరాలకు నీటిని ప్రతి ఎకరాకు అందించేలా నియోజకవర్గంలో మేజర్లు, మైనరు కాలువల మరమ్మతులు చేయిస్తున్నట్టు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని గంగిరెడ్డిపాలెంలో మైనర్ కాలువల మరమ్మతులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫేజ్-2 కింద రూ 2.17 కోట్లు మంజూరయ్యాయని, ఫేజ్-3 కింద మరో రూ.3కోట్లు ప్రతిపాదనలు పంపామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో కాలువల మరమ్మతులకు మంజూరైన నిధులను పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. వైసీపీ హయాంలో రైతులకు ఒక్క వ్యవసాయ పనిముట్టు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికే గురజాల నియోజకవర్గంలో రూ.800కోట్ల వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గురజాల, మాచర్ల నియోజకవర్గాలకు మంచినీటి పథకాల కోసం రూ.1200కోట్లు మంజూరయ్యాయని, త్వరలో ఆ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. రైతులు సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, ఆకురాజుపల్లి డీసీ చైర్మన్ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ పరిశీలకుడు రాజశేఖరరెడ్డి, ఎన్ఎస్పీ ఇన్‌చార్జ్ డీఈ ఆదినారాయణ, మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి

గురజాలటౌన్, జూలై 4(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యాన ఏపీలో 2047 స్వర్ణాంధ్ర విజన్ సందర్భంగా 175 నియోజకవర్గాల్లో కమిటీలు వేస్తున్నామన్నారు. వైసీపీ నేతలు భారీగా ప్రభుత్వ భూములను రికార్డులు తారుమారు చేసి కాజేశారని, వీటిపై నివేదిక ఇవ్వాలని ఆర్డీవో మురళీకృష్ణను కోరారు. రైతులకు ఏ సమస్య వచ్చినా రెవెన్యూ అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. త్వరలో నియోజకవర్గంలో నిరుద్యోగుల కోసం జాబ్‌మేళా నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చించారు. అనంతరం ప్రజల నుంచి రెవెన్యూ సమస్యలపై అర్జీలను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకుడు కళ్లం రాజశేఖరరెడ్డి, నాగార్జునసాగర్ కుడికాలువ చైర్మన్ పి.కాంతారావు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

బూత్ లెవల్, క్లస్టర్ ఇన్‌చార్జిలతో సమావేశం

పట్టణంలోని పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌లో గురజాల పట్టణ, మండలంలోని పార్టీ కన్వీనర్లు, నేతలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, ఐటీడీపీ కోఆర్డినేటర్లతో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే యరపతినేని పాల్గొన్నారు. బూత్ లెవల్‌లో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఇంటింటికి చేర్చి సుపరిపాలన కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు కళ్లం రాజశేఖరరెడ్డి, మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, నేలవల్లి బొల్లయ్య, శరమాల హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

జూమ్ మీటింగ్‌లో ఎమ్మెల్యే..

స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షం

● తొలి అడుగులో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 9వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఆయన కరపత్రాలను నాయకులు, కార్యకర్తలతో కలసి పంపిణీ చేశారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలను ప్రారంభించటం జరుగుతుందన్నారు. పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అనే విషయాలను ఆరా తీశారు. టీడీపీ నేతలు ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, శోభారాణి, ఎం శారదాదేవి, బలిజేపల్లి సురేష్ కుమార్, వక్కంటి అజయ్‌కుమార్, గుజ్జర్లపూడి స్టాలిన్, మస్తాన్‌వలి, గొర్రెపాటి సుశీల, పీ వెంకట కోటయ్య, పాపయ్య చౌదరి, జానీ ఖాజావలి, దివ్వెల శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా రోశయ్య జయంతి



పిడుగురాళ్ల: రోశయ్య కాంస్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

పిడుగురాళ్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి): స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య సేవలను గుర్తుచేసుకుంటూ స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని రోశయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొత్త వెంకట సుబ్బారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, భవనాశి నరసింహారావు, కట్టమూరి శంకరరావు, అప్పల చెంచయ్య, యేలూరి చంద్రం, కొత్త రామారావు, కొలిశెట్టి సుబ్బారావు, దేవరపల్లి శ్రీనివాస్, శ్రీరామ్ వెంకట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి, జూలై 4(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కే రోశయ్య జయంతిని ఆర్యవైశ్య నేతలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొల్లిపర కాశీ విశ్వనాథం, ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, బచ్చు కొండలు, బాల సుబ్రహ్మణ్యం, కాశీ, ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

సుపరిపాలన తొలి అడుగును పండుగలా జరపాలి

● టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే

బెల్లంకొండ, జూలై 4(ఆంధ్రజ్యోతి): సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాలను గ్రామాల్లో పండుగ వాతావరణంలో జరుపుకోవాలని రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్‌షరీఫ్ అన్నారు. శుక్రవారం బెల్లంకొండ టీడీపీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్ 6 హామీలను అమలుచేస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో కూటమి నాయకులందరూ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్ళి చెప్పాలని తెలిపారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు అక్కల వెంకటరామిరెడ్డి, గుడిసె కొండయ్య, వెన్నా సీతారామిరెడ్డి, ఆసుల జగన్, సర్పంచ్ జ్యోతి సముద్రం, రజాక్, సయ్యద్ జానీ, పీఎస్‌కే రసూల్, సయ్యద్ మజీద్, ఇబ్రహీం, మునగపాటి సుభానీ, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

16 క్వింటాళ్ళ రేషన్ బియ్యం స్వాధీనం

ముప్పాళ్ళ, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొల్లవరం అడ్డరోడ్డు వద్ద మినీవ్యాన్‌లో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం ముప్పాళ్ళ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బేతపూడి గ్రామానికి చెందిన మోహిద్దీన్ వ్యాన్‌లో 16 క్వింటాళ్ళ బియ్యం తరలిస్తున్నాడని అతన్ని, బియ్యం వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ సోమేశ్వరరావు తెలిపారు.

ఫ్లోరోసిస్ వ్యాధితో అప్రమత్తంగా ఉండాలి

క్రోసూరు, జూలై 4(ఆంధ్రజ్యోతి): ఫ్లోరోసిస్ వ్యాధి వ్యాప్తి పట్ల వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్‌సీడీ జిల్లా కన్సల్టెంట్ డాక్టర్ గిరిధర కుమార్ అన్నారు. శుక్రవారం క్రోసూరు పీహెచ్‌సీలో ఫ్లోరోసిస్ వ్యాధి సర్వేపై వైద్య ఆరోగ్య సిబ్బందికి జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మామూలుగా ఫ్లోరోసిస్ వ్యాధి భూగర్భ జలాలు, నదీ జలాలు, ఫ్లోరైడ్ కలిగిన మందుల వల్ల వ్యాపించే అవకాశం ఉంటుందన్నారు. 16 సంవత్సరాల లోపు విద్యార్థులందరికీ ఫ్లోరోసిస్ టెస్టులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కా ర్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ షాద్, డాక్టర్ సిరి చందన, డాక్టర్ రాంబా బు నాయక్, ఆరోగ్య విస్తరణ అధికారులు శిఖా శ్యాంసన్, వెంకటరావు, ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను నిలుపుదల చేయాలి

పెదకూరపాడు, జూలై 4(ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్లను అమర్చటాన్ని నిలిపివేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 5వ తేదీ పెదకూరపాడులోని విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు ఆయన వివరించారు కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.

టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

రెంటచింతల, జూలై 4(ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలంగా టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఎస్‌టీయూ జిల్లా కౌన్సిల్ సభ్యుడు లేళ్ల శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ డీఏలు, ఐఆర్ తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. టీచర్ల కొరత ఉన్న పాఠశాలల్లో వలంటీర్లను నియమించాలన్నారు. సమావేశంలో బేబిరాణి, ఖుద్దూస్, నాగేశ్వరరావు, అహ్మద్, సిలార్, భీముడు పాల్గొన్నారు.

అల్లూరికి ఘన నివాళులు



మాచర్ల: అల్లూరి జయంతిని నిర్వహిస్తున్న కమిషనర్ వేణుబాబు

మాచర్లటౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యోద్యమంలో అల్లూరి పోరాటాలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

● సత్తెనపల్లి, జూలై 4(ఆంధ్రజ్యోతి): స్థానిక పురపాలకసంఘ కార్యాలయంలో కమిషనర్ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. కమిషనర్, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జీ సతీష్, బీ రాధాకృష్ణ, అప్పారావు, విజయసారథి, మునిసిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● నకరికల్లు, జూలై 4(ఆంధ్రజ్యోతి): బ్రిటీష్ వారిపై స్వాతంత్ర్యం కోసం సీతారామరాజు పోరాడారని ఎంపీడీవో జీ కాశయ్య అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ప్రసాదు, పీఎస్ దాసు, ప్రసాదు, ఎంపీ లక్ష్మి, వీఎస్ ప్రసాదు, కరిముల్లా పాల్గొన్నారు.

● రెంటచింతల, జూలై 4(ఆంధ్రజ్యోతి): అల్లూరి త్యాగాలను బాలలకు బోధించాలని టీచర్లు కోరారు. అల్లూరి జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి మాణ్యం ఎంపీయూపీ, జడ్పీ పాఠశాలల్లో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

● దుర్గి, జూలై 4(ఆంధ్రజ్యోతి): దుర్గిలోని రెవెన్యూ కార్యాలయంలో అల్లూ రి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామరాజు చిత్రపటానికి త హసీల్దార్ బందెల కిరణ్‌కుమార్ నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్వేయర్ సాల్మన్‌రాజు, సి బ్బంది, కుక్కమూడి ప్రసాద్ పాల్గొన్నారు.

● మాచర్ల రూరల్, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండల రెవెన్యూ కార్యాలయంలో సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యాన అల్లూరికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ సంధ్యారాణి పాల్గొన్నారు.

● అమరావతి, జూలై 4(ఆంధ్రజ్యోతి): దేశం కోసం, స్వేచ్ఛ కోసం చిన్న వయస్సులోనే ప్రాణాలర్పించిన స్ఫూర్తి ప్రదాత సీతారామరాజు అని తహసీల్దార్ ఎం.డానియేలు అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

● అచ్చంపేట, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండూరు గ్రామంలో అల్లూరి సీతారామరాజు జయంతిని జరిపారు. గ్రామ క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కడిమెళ్ళ వెంకటేశ్వరరాజు, కడిమెళ్ళ నర్సరాజు, గుండ్రాజు సైదరాజు, కొండ్రాజు పుల్లంరాజు, బలరాజు సత్యనారాయణరాజు, సంపతి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకలు జరిగాయి. ఎంపీడీవో కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించారు.

ఆషాఢమాస బోనాల మహోత్సవం



పిడుగురాళ్ల: ప్రత్యేక అలంకరణలో కనకదుర్గ అమ్మవారు

పిడుగురాళ్ల, జూలై 4(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం సందర్భంగా పట్టణంలోని కనకదుర్గ అమ్మవారికి బోనాల పండుగ నిర్వహిస్తున్నారు. శుక్రవారం పట్టణ మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి చీరె, సారె అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

● అచ్చంపేట, జూలై 4(ఆంధ్రజ్యోతి): అచ్చంపేటలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారిని శాకాంబరిదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా విశేషపూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు సూరె వెంకటసుబ్బారావు, వీరవెంకట మణికంఠ, మహిళాభక్తులు పాల్గొన్నారు

● పెదకూరపాడు, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని 75 తాళ్ళూరులో శ్రీకాశీ అన్నపూర్ణా దేవికి మహిళలు ఆషాఢ సారెను సమర్పించారు. శ్రీ విఘ్నేశ్వరస్వామి ఆలయం నుంచి మేళతాళాలతో శోభాయాత్రను నిర్వహించారు. శ్రీశివసాయి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

● నకరికల్లు, జూలై 4(ఆంధ్రజ్యోతి): వారాహి అమ్మవారి నవరాత్రుల పూజలు కుంకలగుంటలోని భద్రకాళి సమేత ఉత్కంఠ వీరభద్రస్వామి ఆలయంలో వైభవంగా నిర్వహించారు. వారాహిదేవిని మేళతాళాలతో భక్తులు ఆలయానికి తీసుకువచ్చారు. మహిళలు పొంగళ్ళుచేశారు. ఆలయ ధర్మకర్త కె.చంద్రశేఖరరావు, పద్మావతి దంపతులు అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. నిర్మాణదాతలు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి పరిశీలించాలి

● తహసీల్దార్ మేరి కనకం

రెంటచింతల, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఇటీవల బియ్యం కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి వీఆర్వోలు వెళ్లి పరిశీలించాలని తహసీల్దార్ మేరి కనకం కోరారు. శుక్రవారం వీఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు, తొలగింపు, చిరునామా మార్పు, నూతన కార్డులు కావాలంటూ మొత్తం 2852 దరఖాస్తులొచ్చాయని వాటన్నింటిని వెంటనే పరిశీలించాలని ఆదేశించారు.

పెండింగ్ ఈకేవైసీలు పూర్తి చేయాలి

దుర్గి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న రేషన్‌కార్డుల ఈకేవైసీలను త్వరితగతిన పూర్తిచేయాలని తహసీల్దార్ కిరణ్‌కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయన వీఆర్వోలతో సమావేశమయ్యారు. వీఆర్వోలు లేనిచోట డీలర్లను సంప్రదించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో సర్వేయర్ సాల్మన్ రాజు, ఆర్ఐ యోబు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మాచర్లలో సుపరిపాలనలో తొలి అడుగు

మాచర్లటౌన్, జూలై 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 18, 19, 20 వార్డుల్లో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారన్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గురజాలటౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): గురజాల మండలంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. పట్టణంలోని విద్యుత్ లైన్లు మార్పులు, చేర్పులు చేస్తున్నందున పట్టణంలోని మాచర్ల రోడ్డు ఎస్సీ కాలనీ, మాడుగుల రోడ్డు, గాంధీనగర్, పెద్దబాయి సెంటర్, చిన్నబాయి సెంటర్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే మండలంలో సింగిల్ ఫేజ్ మాత్రమే ఉంటుందన్నారు.

సైబర్ క్రైమ్‌లపై అవగాహన

మాచర్ల రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్‌వీఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యాన సైబర్ క్రైమ్‌లపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ క్రైమ్ విభాగం చీఫ్ కౌన్సిలర్ ప్రదీప్ సైబర్ క్రైమ్‌ల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ విభాగంలో ఉద్యోగాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్‌వీఆర్ డిగ్రీ కళాశాల, కృష్ణవేణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య, డైరెక్టర్ సుబ్బారావు, ఎస్ఐ సంధ్యారాణి, ఏఎస్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మోహనరంగా

క్రోసూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : నిరు పేదల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన వ్యక్తి వంగవీటి మోహనరంగా అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కొనియాడారు. శుక్రవారం రంగా జయంతి సందర్భంగా నాగవరంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలదండలు వేసి నివాళులర్పించారు. పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



క్రోసూరు: రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

● సత్తెనపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వడ్డవల్లి పోలేరమ్మ గుడి వద్ద వంగవీటి మోహన్‌రంగా జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నేతలు ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, నేతలు బుడగల సుబ్బారావు, కె.కాశీవిశ్వనాథం, కె.వెంకటేశ్వరరావు, జాన్‌బాబు, మస్తాన్‌వలి, ఎం.మల్లేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, పి.నరసింహారావు, లోకేశ్వరరావు, అబ్రహం పాల్గొన్నారు.



సత్తెనపల్లి: వడ్డవల్లిలో రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న కూటమి నేతలు

● రాజుపాలెం, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజుపాలెం, అంచులవారిపాలెం, అనుపాలెం, బీరవల్లిపాయ గ్రామాలలో మోహనరంగా జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుపాలెంలోని జనసేన పార్టీ కార్యాలయంలో కేక్‌ను ఆ పార్టీ మండల అధ్యక్షులు తోట నరసయ్య, టీడీపీ మండల అధ్యక్షులు అంచుల నరసింహారావులు కట్ చేశారు. కార్యక్రమంలో తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షుడు నల్లమోతుల వాసు, మొరసా శ్రీను, కాపు సంఘం మండల అధ్యక్షుడు పులిబండ్ల సాంబశివరావు, సానికొమ్ము కోటిరెడ్డి, అంకాళ్ల ప్రభుదాసు తదితరులు ఉన్నారు.

● మాచర్లటౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో మోహనరంగా జయంతిని టీడీపీ, కాపు నేతలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

● అచ్చంపేట, జూలై 4(ఆంధ్రజ్యోతి): అచ్చంపేటలో కాపు నాయకులు మోహనరంగా జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు. స్థానిక ఆంజనేయ విగ్రహం సెంటర్‌లో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాపు సంఘం అధ్యక్షుడు గంధం కోటేశ్వరరావు, కంభాల వీరబాబు, నీలం ఆంజనేయ ప్రసాదు, అంబటి నారాయణ, పి.చెంచయ్య, టి.సుబ్బారావు పాల్గొన్నారు.

కౌలు.. కనికరిస్తారా?

(5వ పేజీ తరువాయి)

పెట్టుకున్న కౌలు రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. గతేడాది కూడా రుణాల విషయంలో తీవ్ర అన్యాయమే జరిగింది. గతేడాది బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలు ఆచరణలోకి వచ్చేసరికి తీసికట్టుగా ఉన్నాయి. బాపట్ల జిల్లాలో కేవలం రూ.48 కోట్లకు పరిమితమైతే, గుంటూరు జిల్లాలో రూ.32 కోట్లు, పల్నాడు జిల్లాలో రూ.40 కోట్ల వద్దే కౌలు రుణాలు ఆగిపోయాయి. పద్దు ప్రకటించే సమయంలో ప్రకటించిన రుణ గణాంకాల్లో 25 శాతం చేరుకోవడంలో కూడా బ్యాంకులు సఫలం కాకపోవడం కౌలు రైతులపై వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. బ్యాంకులు రుణాలు అందించడానికి సీసీఆర్‌సీ కార్డే ప్రామాణికమని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఆ కార్డుల జారీలో క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడ తీవ్ర జాప్యం జరుగుతోంది. ఒకవేళ కార్డు ఉన్నప్పటికీ బ్యాంకులు పట్టించుకోవడం లేదని కౌలురైతులు ఆరోపిస్తున్నారు. రేపోమాపో ప్రభుత్వం విడుదల చేసే అన్నదాత సుఖీభవ నిధుల విషయంలో కూడా కౌలు రైతుల ఊసే లేకపోవడం వారిని మరింత ఆందోళనకు గురి చేస్తోంది.

నెలవారీ సమీక్షలు చేస్తేనే..

రుణాల విషయంలో బ్యాంకర్లకు ఆదేశాలకే ప్రభుత్వం పరిమితమవుతుంది. వాటి పురోగతిని పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. రుణాల విషయంలో కౌలు రైతుల గంపెడాశలు పెట్టుకుని ఉన్నారు. గతేడాది సీసీఆర్‌సీ కార్డులను రికార్డు స్థాయిలో ప్రభుత్వం అందించింది. కానీ రుణాల విషయంలో మాత్రం వెనకడుగుగానే ఉంది. రకరకాల కొర్రీలతో రుణాల విషయంలో బ్యాంకులు కౌలు రైతులను కనికరించడంలేదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదేశాలతో సరిపెట్టకుండా కౌలు రైతులకు అందించే రుణాల విషయంలో నెలవారీ సమీక్షలు జరిపి బ్యాంకులను జవాబుదారీ చేస్తే తప్ప న్యాయం జరగదు.

సమన్వయం లేక ఇక్కట్లు...

సీసీఆర్‌సీ కార్డులు మొదలుకుని బ్యాంకులు అందించే రుణాల వరకు భూ యజమానులకు అవగాహన కల్పించి కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వం పదేపదే వ్యవసాయశాఖకు సూచిస్తోంది. కానీ ఆచరణలో ఈ దిశగా ప్రయత్నాలు జరిగిన దాఖలాలు కనబడడం లేదు. సీసీఆర్‌సీ కార్డుల జారీలో రెవెన్యూ, వ్యవసాయశాఖ పరస్పరం నిందించుకుంటుంటే, రుణాల విషయంలో తమతో వ్యవసాయశాఖ సమన్వయం చేసుకోవడం లేదని బ్యాంకర్లు చెబుతున్నారు. ఇలా ఒకరిమీద ఒకరు కుంటిసాకులు చెప్పుకుంటూ కౌలు రైతులకు మేలు చేయాలనే ప్రభుత్వ ఉద్దేశాలకు తూట్లు పొడుస్తున్నారు.

రైతుల్లేని బజార్లు

(5వ పేజీ తరువాయి)

మార్కెట్‌లో చోటుచేసుకునే పరిణామాలతో రైతుబజార్లకు రోజురోజుకు వినియోగదారుల నుంచి ఆదరణ తగ్గిపోతోంది. చిన్న రైతులకు అధిక ఆదాయం లభించేలా వినియోగదారులకు తక్కువ ధరకు నాణ్యమైన కూరగాయలు అందేలా 1999లో రైతు బజార్లను అప్పటి టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే గత ప్రభుత్వాలు రైతుబజార్లను ప్రత్యేకంగా అభివృద్ధి చేశాయి. గత వైసీపీ పాలకులు రైతుబజార్లపై శీతకన్నేశారు. దీంతో ప్రస్తుతం రైతులు తగ్గి దళారులు, ప్రైవేటు వ్యాపారులు రంగ ప్రవేశంతో క్రమేణా రైతు బజార్లు ప్రాభవం తగ్గిపోయాయి. సిఫార్సులతో స్టాల్స్ దక్కించుకున్న ప్రైవేటు వ్యాపారులు ధరలు ఇష్టారాజ్యంగా పెంచి విక్రయిస్తున్నారు. మార్కెట్లలో జరిగే తూకాల్లో మోసాలు ఇక్కడ కూడా ఉంటున్నాయి. కూరగాయల నాణ్యత అంతంతే. దీంతో వినియోగదారులు రైతు బజార్ల వైపు చూడడం లేదు. వినియోగదారుల వద్దకే కూరగాయలు సరఫరా చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన సంచారవాహనాలు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఎక్కడా కానరావడం లేదు. ఈ రైతు బజార్ల వాహనాలు మరమ్మతులు, నిర్వాహణ లోపంతో నిలిచిపోయినట్లు సమాచారం. తెనాలిలో 3, మరో మూడు మినీ రైతు బజార్లు, పొన్నూరులో ఒకటి, మంగళగిరి, చిలకలూరిపేట, సత్తెనపల్లిలో రైతు బజార్లు ఉండగా ఒక్కో రైతు బజార్లో రోజుకు 30 నుంచి 100 క్వింటాళ్ల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. రైతు బజార్లలో సౌకర్యాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి.

అద్దెల భారంతో వెనుకంజ

గతంలో రైతుబజార్లలో నామమాత్రపు ధరలకు స్టాల్స్ కేటాయించేవారు. వైసీపీ హయాంలో డిమాండ్‌ను బట్టి ఒక్కో స్టాల్‌కు రూ.5 వేలకు పైబడి నెలవారీ అద్దె విధించారు. దీంతో రైతులు అంతంత అద్దెలు చెల్లించలేక వెనుకంజ వేశారు. ఈ కారణంగానే పొన్నూరులో 22 స్టాల్స్ ఉండగా 6 మాత్రమే నిర్వహణలో ఉన్నాయి. ఇదే పరిస్థితి అన్ని రైతుబజార్లలోనూ నెలకొంది. అద్దెలు చెల్లించలేక అధిక శాతం మంది రోడ్డు మార్జిన్లు, కూడళ్లలో కూరగాయలు విక్రయిస్తున్నారు. రైతుబజార్లలో ధరలు పెరగడానికి అద్దె పెంపు కూడా ఒక కారణమని తెలుస్తోంది.

సస్యరక్షణతో మేలైన మిరప నారు

నరసరావుపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట మండలం ఉప్పలపాడులో మిరప నారు పెంపకంపై ఉద్యానశాఖ అధికారులు రైతులకు మెళకువలు తెలియజేశారు. గ్రామంలోని షెడ్ నట్‌లో మిరప నారు పెంపకాన్ని వారు పరిశీలించారు. నారు పెంపకంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. గుంటూరు లాం ఫాం మిరప శాస్త్రవేత్త డాక్టర్ సి.వెంకటరమణ, ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఐ.వెంకట్రావు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.



మిరప నారును పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారులు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఎత్తైన మడులలో నారును పెంచుకోవాలి. ఎకరాకు సరిపడే నారు కోసం ఒక మీటరు వెడల్పు, 40 మీటర్ల పొడవు, 15 సెం.మీ ఎత్తు, చుట్టూ 30 సెం.మీ వెడల్పు గల కాల్వలు ఏర్పాటు చేసుకొని నారుమళ్లను సిద్ధం చేసుకోవాలి. సెంటు నారుమడికి సూటి రకాల విత్తనం 650 గ్రాములు లేదా హైబ్రిడ్ రకాలు అయితే 100 గ్రాముల విత్తనం వాడినట్లయితే ఎకరాకు సరిపడే నారు వస్తుంది. సెంటు నారుమడికి విత్తే ముందు 1.5 కిలోల భాస్వరం, కిలో వేప పిండి వేసుకోవాలి.

విత్తన శుద్ధి..

మిరపలో విత్తన శుద్ధి చాలా కీలకం. మిరపలో వైరస్ తెగులు నివారణకు 150 గ్రాముల ట్రై సోడియం ఆర్థోఫాస్ఫేట్‌ను లీటరు మంచి నీటిలో కరిగించాలి. దీనిలో విత్తనం 20 నిమిషాలు నానబెట్టి, అనంతరం కడిగి విత్తనాన్ని నీడలో ఆరనివ్వాలి. ఆ తర్వాత ఇదే విత్తనానికి రసం పీల్చే పురుగ నివారణకు (నల్లి తప్ప) ఇమిడాక్లోప్రిడ్ 8 గ్రాములు కిలో విత్తనానికి పట్టించాలి. తెగుళ్ల నివారణకు ఇదే విత్తనానికి 3 గ్రాముల మ్యాంకోజెబ్, చివరగా ట్రైకోడెర్మా విరిడి అనే శిలీంద్రం పొడిని 5-10 గ్రాములు కిలో విత్తనానికి పట్టించి నారుమడిని విత్తుకోవాలి.

సస్యరక్షణ చర్యలు

మొలక వచ్చిన వారం తర్వాత నారుకుళ్లు రాకుండా మెటలాక్సిల్ 2 గ్రాములు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి లేదా రిడోమిల్ ఎంజడ్ 2 గ్రా 1 లీటర్ నీటికి కలుపుకొని వారం రోజుల వ్యవధిలో 3 సార్లు నారుమడిపై పిచికారి చేయాలి. రసం పీల్చు పురుగు లేదా ఆకుముడత తెగులు నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా స్పైనోశాడ్ 0.3 మీ.లీ. లేదా డైఫెన్ తురాన్ 1.5 గ్రాములు లీటర్ లో కలుపుకొని పిచికారి చేసుకోవాలి.

విత్తు సమయం..

ఖరీఫ్ పంటకు జులై - ఆగస్టు, రబీ పంటకు అక్టోబర్ - నవంబర్ విత్తనాలను విత్తుకోవచ్చు. సాధారణ రకాలకు 40 - 45 రోజుల వయస్సు గల నారు, హైబ్రీడ్ రకాలకు ఇప్పటి నుంచి 30-35 రోజుల వయస్సు గల నారు నాటడానికి అనువుగా ఉంటుంది.

నర్సరీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

నర్సరీ చట్టం- 2010 గురించి నర్సరీ యాజమానులకు జిల్లా ఉద్యాన అధికారి ఐ.వెంకట్రావు అవగాహన కల్పించారు. నర్సరీ చట్టం ప్రకారంగా జిల్లాలోని ప్రతి ఒక్క నర్సరీ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను, అదేవిధంగా ఉద్యాన అధికారుల వివరాలను వెల్లడించారు. ఎవరైనా నర్సరీ చట్టం అతిక్రమిస్తే.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఖరీఫ్ 2025-26 మిరప పంటకు ఇన్సూరెన్స్ కోసం ఎకరానికి రూ.360 ప్రీమియం చెల్లిస్తే రూ.90 వేల వరకు కవరేజ్ వర్తిస్తుంది. ఈ పథకానికి ఈ నెల 31 చివరి రోజు. మిరప పంట వేసే ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాల్సిందిగా జిల్లా ఉద్యానశాఖ అధికారి కోరారు.

ఒకే ఆధార్‌పై 150 విద్యుత్ మీటర్లు

- నాలుగేళ్లుగా ప్రభుత్వ పథకాలకు దూరం
- తొలగించాలని కోరినా.. పట్టించుకోని అధికారులు



ఫరీద్ సాయిబు, భార్య హుసేన్ బీ



అనుసంధానమైన మీటర్ల నంబర్లు

వినుకొండటౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఆమె ఒక నిరు పేదరాలు. కూలీనాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తల్లి ద్వారా సంక్రమించిన కొద్దిపాటి స్థలంలో చిన్న రేకుల షెడ్‌లో తల దాచుకుంటున్నారు. ఉన్న ఒక్క ఇంటికి 150 విద్యుత్ మీటర్లు ఉన్నాయని ఆ శాఖ అధికారులు నోటీసులు ఇవ్వడంతో కుటుంబ సభ్యులు కంగుతిన్నారు. వివరాలను పరిశీలిస్తే.. పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని హనుమాన్ నగర్‌కు చెందిన షేక్ ఇట్లా పురం హుసేన్‌బీ తన తల్లి ద్వారా సంక్రమించిన స్థలంలో రేకులు వేసుకుని కాలం గడుపుతున్నారు. ఆ ఇంటికి 21011 నంబరుతో విద్యుత్ మీటర్ ఉంది. నాలుగు సంవత్సరాల క్రితం హుసేన్‌బీ భర్త షేక్ ఇట్లాపురం ఫరీద్ సాయిబు పేరుతో ఉన్న ఆధార్ 218166 598432 నంబరుపై 150 విద్యుత్ మీటర్లు నమోదై ఉండడంతో వారు అవాక్కయ్యారు. వారికి ఇద్దరు సంతానం. మొదటి కుమార్తెకు అమ్మ ఒడి పథకం కోసం అధికారులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన ఫలితం లేక పోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. గత నాలుగు సంవత్సరాలుగా కరెంటు మీటర్లు గల ఇళ్లు చూపాలని, లేనిపక్షంలో తన ఆధార్ కార్డుపై నమోదైన 150 మీటర్లు తొలగించాలని పలుమార్లు అర్జీలు పెట్టుకున్నారు. అయినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోలేదని ఆ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తమ కుటుంబ సభ్యులకు లేని ఆ విద్యుత్ మీటర్ల వల్ల జరిగిన పొరపాటును సరిదిద్ది తమకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని వేడుకుంటున్నారు.

ఎత్తిపోతలను పట్టించుకోరా?



మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు బ్రహ్మారెడ్డి, లక్ష్మీనారాయణ, నరేంద్ర కుమార్, ఎమ్మెల్సీలు ఆలపాటి, చంద్రగిరి, మర్రి రాజశేఖర్, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు

(5వ పేజీ తరువాయి)

పథకాలు మూలన పడినా పట్టించుకోక పోవడం దారుణమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ధ్వజమెత్తారు. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి 20 గ్రామాలు ఖాళీ చేయిస్తారంటున్నారని బొల్లాపల్లి జడ్పీటీసీ రామావత్‌బీమీబాయి ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే సాగర్ కోసం భూములు త్యాగం చేశామని ఆవేదన చెందారు.

గ్రామాల్లోకి వచ్చిన కల్తీ విత్తనాలు


ఖరీఫ్ సీజన్ ఆరంభంలోనే గ్రామాల్లోకి కల్తీ విత్తనాలు వచ్చాయని రొంపిచర్ల జడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి, అమరావతి ఎంపీపీ మేకల హనుమంతురావుయాదవ్ తెలిపారు. కల్తీ విత్తనాలు, పురుగు మందుల కేసులకు సంబంధించి ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పడం లేదని ఎమ్మెల్సీ ఏసురత్నం ఆక్షేపించారు. నకిలీ విత్తనాలు, పురుగు మందుల కంపెనీల ఎండీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లాం ఫాంలోని శాస్త్రవేత్తలతో సమావేశం ఏర్పాటు చేసి తెగుళ్ల సమస్యలకు పరిష్కారం చూపించడానికి వ్యవసాయ శాఖకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ప్రశ్నించారు.

కౌలు రైతులకు కార్డులేవి..

కృష్ణా డెల్టాలో 80 శాతం మంది కౌలు రైతులు ఉండగా 46 వేల మంది మాత్రమే ఉన్నట్లు చెప్తున్న అధికారులు కేవలం 2600 మందికి మాత్రమే ఇప్పటి వరకు సీసీఆర్ కార్డులు ఇచ్చారని ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఇలా అయితే కౌలు రైతుల ప్రయోజనాలు ఎలా కాపాడతారని ప్రశ్నించారు. కార్డుల ఈ-కేవైసీ నత్తనడకన సాగుతుందని పలువురు ధ్వజమెత్తారు. గుండెపోటు ఇంజక్షన్లు మాచర్లలో కూడా అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కోరారు. నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో మందులు లేవని జడ్పీటీసీ ఓబుల్‌రెడ్డి ఆరోపించారు. గారపాడులో రెండున్నర ఎకరాల చెరువు ఆక్రమించి ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేస్తున్నారని పెదకూరపాడు జడ్పీటీసీ స్వర్ణకుమారి ఆరోపించారు. అమరావతిలో రూ.8 కోట్ల జడ్పీ స్థలం ఆక్రమణకు గురైందని కో-ఆప్షన్ మెంబర్ షేక్ సర్దార్ హష్మీ తెలిపారు.

చిత్రజ్యోతి SINCE 1965

రెండో షెడ్యూల్‌లో ఎన్సీ 24




నాగచైతన్య కథానాయకుడిగా కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ చిత్రం (ఎన్సీ-24- వర్కింగ్ టైటిల్) తెరకెక్కుతోంది. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. శుక్రవారం హైదరాబాద్‌లో రెండో షెడ్యూల్‌ను ప్రారంభించినట్లు యూనిట్ తెలిపింది. నెలరోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌లో నాగచైతన్యతో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొంటోంది. ఈ సందర్భంగా యూనిట్ నాగచైతన్య పోస్టర్‌ను విడుదల చేసింది. ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో తాడుతో మాస్ లుక్‌లో నాగచైతన్య ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: రఘుల్ ధరుమాన్

వైరల్ వయ్యారి



గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి కథానాయకుడిగా పరిచయమవుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకత్వంలో వారాహి చలనచిత్రం బేనర్‌పై రజనీ కొర్రపాటి నిర్మించారు. శ్రీలీల కథానాయిక. ఈ నెల 18న ఈ చిత్రం విడుదలవుతోంది. చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది. 'జూనియర్' నుంచి రెండో పాటను యూనిట్ శుక్రవారం విడుదల చేసింది. 'వైరల్ వయ్యారి' అంటూ సాగే ఈ గీతానికి కల్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించారు. దేవి శ్రీ ప్రసాద్ స్వరాలందించడంతో పాటు హరిప్రియతో కలసి ఆలపించారు. దేవి సంగీతంతో పాటు కిరీటి రెడ్డి, శ్రీలీల స్టెప్పులు ఈ పాటకు ప్రత్యేకాకర్షణగా నిలిచాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కె. కె. సెంథిల్ కుమార్

పల్లెటూరి సరదాలు



మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెల ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న గ్రామీణ నేపథ్య వినోదాత్మక చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. నటి, నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. రానా దగ్గుబాటి సమర్పణలో గోపాల కృష్ణ పరుచూరి, ప్రవీణ పరుచూరి నిర్మిస్తున్నారు. ఈనెల 18న థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. మనోజ్ చంద్ర రికార్డ్ డ్యాన్స్ స్టూడియోని నడుపుతున్న యువకుడిగా కనిపించాడు. పల్లెటూరి జీవితాన్ని, సరదాలని అద్భుతంగా ఈ చిత్రంలో చూపించబోతున్నామని చిత్రబృందం పేర్కొంది.

జెన్కో జోరు.. రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి

- మార్కెట్లో కొనకుండానే కరెంటు సరఫరా
- అందుబాటులోకి శ్రీశైలం జలవిద్యుత్
- మొత్తం 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి
- డిమాండ్‌కు సరిపడా అందడంతో.. బయట కొనుగోలు చేయని డిస్కంలు

అమరావతి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బహిరంగ మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్లకు వెళ్లకుండానే.. డిమాండ్‌కు సరిపడా కరెంటును ఏపీ జెన్‌కో ఉత్పత్తి చేస్తోంది. శుక్రవారం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసింది. రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలు అందించిన సమాచారం మేరకు.. శుక్రవారం 199.498 మిలియన్ యూనిట్లను అవి ఉత్పత్తి చేశాయి. దీంతో.. మార్కెట్లో ఒక్క యూనిట్‌ను కూడా కొనుగోలు చేయకుండా డిస్కంలు డిమాండ్‌ను తట్టుకున్నాయి. శుక్రవారం ఏపీ జెన్కో ఆధ్వర్యంలోని థర్మల్ విద్యుత్కేంద్రాల్లో 78.015 మిలియన్ యూనిట్లు, జలవిద్యుత్కేంద్రాల్లో 19.869 మిలియన్ యూనిట్లు, జెన్కో సోలార్ కేంద్రాల్లో 1.588 మిలియన్ యూనిట్లు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల 10.938 మిలియన్ యూనిట్లు, ఐపీపీ (సెయిల్, హెచ్ఎన్‌పీసీఎల్) 37.945 మిలియన్ యూనిట్లు, పవన విద్యుత్ 57.946 మిలియన్ యూనిట్లు, ప్రైవేటు సోలార్ 18.383 మిలియన్ యూనిట్లు, అంతర్రాష్ట్ర ఉత్పత్తి 1.206 మిలియన్ యూనిట్లు.. మొత్తం 199.498 మిలియన్ యూనిట్లను విద్యుత్ సంస్థలు అందించాయి. డిమాండ్ కూడా అంతే ఉండడంతో డిస్కంలు మార్కెట్లో కొనుగోలు చేయలేదు. శ్రీశైలం కుడి గట్టు జలవిద్యుత్కేంద్రంలో ఉత్పత్తి కొనసాగుతోంది. 720 మెగావాట్లు అందుబాటులోకి వచ్చింది. కృష్ణపట్నం థర్మల్ మూడో యూనిట్ నుంచి 750 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయింది. వీటితో కలిపే 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి జరిగింది. ఇంకోవైపు.. థర్మల్ విద్యుదుత్పత్తి బాగానే ఉన్నందున ప్లాంట్లలో బొగ్గు నిల్వలను ఇంకా పెంచాలని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు. వీటీపీఎస్‌లో రోజుకు 41,500 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం కాగా.. 13 రోజులకు సరిపడా 5,48,586 టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఆర్‌టీపీపీలో రోజుకు 28,500 టన్నులు అవసరం కాగా.. రెండున్నర రోజులకు సరిపడా 74,549 టన్నుల నిల్వలే ఉన్నాయి. కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్‌లో రోజుకు 29,000 టన్నుల బొగ్గు అవసరం కాగా.. భారీగా 2,30,020 టన్నుల నిల్వలు ఉన్నాయి. సెయిల్‌లో రోజుకు 20,000 మెట్రిక్ టన్నుల బొగ్గుకు గాను 4,72,705 టన్నుల నిల్వలు ఉన్నాయి.

బకాయిలతో డిస్కంలు విలవిల..

రూ.7,562.48 కోట్ల బకాయిలు రాష్ట్ర డిస్కంలను భయపెడుతున్నాయి. నెలలోపే విద్యుత్ బకాయిలను తీర్చాలన్న నిబంధనలను దాటిన మొత్తాలు రూ.3,513.34 కోట్లు ఉన్నాయి. ఈ నెలలో చెల్లించాల్సిన బకాయిలు రూ.4,049.14 కోట్లు. ఈ మొత్తాలను తీర్చడానికి నిధుల కోసం డిస్కంలు అన్వేషణ ప్రారంభించాయి. అప్పులు తీర్చడానికి కొత్త అప్పులు చేయడానికి సిద్ధమవుతున్నాయి.

ఇక 'స్మార్ట్' రేషన్ కార్డులు

- ఏటీఎం కార్డుల్లా రూపకల్పన
- క్యూఆర్ కోడ్‌తో వివరాలు ప్రత్యక్షం
- పాత కార్డుల స్థానంలో కొత్త కార్డులు
- నేతల ఫొటోలు లేకుండా ముద్రణ
- ప్రభుత్వ అధికారిక చిహ్నం, లబ్ధిదారు ఫొటో ఉండేలా చర్యలు
- సిద్ధమవుతున్న కొత్త స్మార్ట్ కార్డులు
- వచ్చే నెలలో పంపిణీకి ఏర్పాట్లు



అమరావతి, జూలై 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రేషన్ కార్డుల రూపుమారుతోంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం కార్డులకు పార్టీ రంగులు పులిమేసి.. వాటిపై ఒకవైపు జగన్ బొమ్మ, మరోవైపు వైఎస్ రాజశేఖరరెడ్డి బొమ్మను ముద్రించి పంపిణీ చేసింది. ఇప్పుడు వాటికి స్వస్తి చెప్పి.. రాజకీయ పార్టీల రంగులు లేకుండా, నేతల బొమ్మలు ముద్రించకుండా కొత్త కార్డులను రూపొందిస్తున్నారు. పాత వాటి స్థానంలో ఈ కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు ఇకపై కొత్తగా మంజూరు చేసే కార్డులన్నీ కూడా స్మార్ట్ కార్డులుగానే ఉండనున్నాయి. బ్యాంకు ఏటీఎం కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో ఈ స్మార్ట్ రేషన్ కార్డును రూపొందిస్తున్నారు. ఈ కార్డుల జారీకి పౌరసరఫరాల శాఖ ఇప్పటికే కసరత్తును పూర్తి చేసింది. స్మార్ట్ రేషన్ కార్డుపై ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, మరోవైపు కార్డుదారు (కుటుంబ పెద్ద) ఫోటో ఉంటాయి. ఆ రేషన్ కార్డు నంబరు, రేషన్‌షాపు నంబరు తదితర వివరాలుంటాయి. కార్డు వెనుకవైపు లబ్ధిదారు కుటుంబ సభ్యుల వివరాలుంటాయి. ఈ స్మార్ట్ రేషన్ కార్డును రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్కాన్ చేస్తే ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలతో పాటు రేషన్ సరుకుల వినియోగానికి సంబంధించిన పూర్తి సమాచారం ప్రత్యక్షమవుతుంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీటీఎస్ ద్వారా టెండరు ప్రక్రియ పూర్తి చేశారు. ప్రస్తుతం ముద్రణ దశలో ఉన్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను వచ్చే నెలలో పంపిణీ చేసేందుకు పౌరసరఫరాలశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

2 లక్షల కుటుంబాలకు కొత్తగా లబ్ధి

రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.46 కోట్లకుపైగా కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి. వైసీపీ హయాంలో అర్హతలున్న నవదంపతులు, పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో లక్షల సంఖ్యలో దరఖాస్తులు మూలనపడి ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో అర్హులైనవారందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. దీంతోపాటు తల్లి దండ్రుల నుంచి వేరుపడిన వారికి స్ప్లిట్ కార్డులు, ఉన్న రేషన్ కార్డులలో సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పులకు అవకాశం కల్పిస్తూ గత మే నెలలో దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రతి జిల్లా నుంచి లక్షలాదిగా వచ్చిపడిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం 1,47,187 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 89,864 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 38,046 మంది దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. కుటుంబ విభజన (స్ప్లిట్) కార్డుల కోసం 1,43,745 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,09,787 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 20,403 దరఖాస్తులను తిరస్కరించారు. ఇలా కొత్తగా మంజూరు చేసిన దాదాపు 2 లక్షల కొత్త రేషన్ కార్డులలోని లబ్ధిదారులకు సెప్టెంబరు నెల నుంచి రేషన్ సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉంది. కొత్తగా వచ్చిన కార్డులతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.48 కోట్లకు చేరింది.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

నేటి నుంచి శ్రీలక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

వినుకొండ, జూలై 4 (ఆంధ్రజ్యోతి) శ్రీరామలింగేశ్వరస్వామి, కొండమెట్ల వద్ద ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ల ఈ నెల 6వ తేదీన జరగనున్న సందర్భంగా స్వామివారికి శనివారం కల్యాణం, ఆదివారం స్ఫటిక లింగేశ్వరస్వామి అభిషేకం సోమవారం మహా సుదర్శన లక్ష్మీగణపతి హోమం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జాజుల మల్యాద్రి శుక్రవారం తెలిపారు. తిరునాళ్ల మహోత్సవం ఆహ్వాన పత్రికను సీనియర్ న్యాయవాది సైదారావు చేతుల మీదుగా దేవాలయం ఆవరణలో శుక్రవారం విడుదల చేశారు. పండుగ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని వారు కోరారు.

నల్లపాటి శివరామచంద్రశేఖరరావు మృతికి మాజీ మంత్రి కాసు సంతాపం

నరసరావుపేట టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నల్లపాటి శివరామచంద్రశేఖరరావు మృతికి మాజీమంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన మృతి తనకు ఎందగానో బాధ కలిగించిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

పీడీఎం నాయకుల సంతాపం

గుంటూరు జిల్లా జీడీసీసీబీ మాజీ చైర్మన్ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు మృతికి పీడీఎం నాయకుడు నల్లపాటి రామారావు సంతాపం తెలియజేశారు. జొన్నలగడ్డలో రైతు కుటుంబంలో పుట్టి జీడీసీసీబీ చైర్మన్‌గా పనిచేశారన్నారు. రైతు నాయకులుగా సాధారణ ప్రజలు సైతం అందుబాటులో ఉండేవారని, అందరితో స్నేహశీలంగా కలివిడిగా ఉండేవారని చెప్పారు.

క్లుప్తంగా...

● నాదెండ్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట పట్టణంలోని ఆయా కోర్టుల పరిధిలో జరిగే రెండో జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌ఐ జీ పుల్లారావు తెలిపారు. ఉదయం 10గంటలకు కోర్టుల వద్దకు రావాలని ఆయన కోరారు.

● చిలకలూరిపేట: పట్టణంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణను శుక్రవారం మునిసిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు, శానిటరీ ఇనస్పెక్టర్ సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు.

● రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో పీర్ల ఊరేగింపు కార్యక్రమం శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. మొహరం పర్వదినం సందర్భంగా సంతగుడిపాడు, విప్పర్ల, ఎడ్వర్డుపేట తదితర గ్రామాల్లో ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు.

● బొల్లాపల్లి: మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీవో సీతారామయ్య నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● వినుకొండ: అండాశయంలోని 4 కిలోల భారీ కణితిని వైద్యులు విజయవంతంగా తొలగించారు. పట్టణంలోని జూనియర్ కాలేజి సమీపంలోని సురేష్, మెటర్నటీ క్లినిక్‌లో డాక్టర్ గ్రంధి మృదులతేజస్విని ఈ చికిత్సను శుక్రవారం నిర్వహించారు.

● శావల్యాపురం: 2024-25 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ గ్రామ సభలను ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎస్సార్పీ ఒత్తుల ఆవులయ్య తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులపై ప్రజలు అభిప్రాయాలు తెలియజేయాలన్నారు.

● బొందిలిపాలెం (శావల్యాపురం): పారిశుధ్యం మెరుగుదలకు సహకారాన్ని అందించాలని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య ప్రజలను కోరారు. మండలంలోని బొందిలిపాలెంలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి బాలపరమేశ్వరరావు పరిశీంచారు.

● వినుకొండ టౌన్: వైసీపీ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు, మాజీ ముఖ్య మంత్రి కొణిజేటి రోశయ్య, వంగవీటి మోహన్‌రంగా జయంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు నివాళలర్పించారు.

● శావల్యాపురం: డెంగీ జ్వరాలపై ప్రజలంతా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ అజిత అన్నారు. జాతీయ డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా పీహెచ్‌సీ నుంచి సెంటర్ వరకు వైద్యసిబ్బంది శుక్రవారం ర్యాలీని నిర్వహించారు.

● వినుకొండ: వినుకొండలో జరిగే సీపీఐ జిల్లా-2 మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు తెలిపారు. శివయ్య భవన్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాటి సైదా అధ్యక్షతన శుక్రవారం జరిగిన జిల్లా మహాసభకు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

● నరసరావుపేట రూరల్: స్థానిక శ్రీరామకృష్ణ ఓరియంటల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల డైమండ్ జూబ్లీ వేడుకలు ఈ నెల 13న నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. పాఠశాల వేడుకలకు నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలును శుక్రవారం గుంటూరులోని ఆయన నివాసంలో కలసి పాఠశాల పూర్వ విద్యార్థులు ఆహ్వానించారు.

ఏడాదిలో 90 శాతం హామీలు అమలు చేశాం

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



నరసరావుపేటలోని పనసతోటలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్, కోటేశ్వరరావు తదితరులు

నరసరావుపేట టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 90 శాతం హామీలు అమలు చేశామని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం నరసరావుపేట పట్టణంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలను పురస్కరించుకొని నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు. పట్టణంలోని 4, 5 వార్డులలోని పనసతోట, నిమ్మతోటలలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం, పెన్షన్లు పెంపు, ఉచిత గ్యాస్ పథకాలను అందించామని అన్నారు. అన్న క్యాంటీన్‌ను పునరుద్ధరించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేస్తామన్నారు. ఉచిత బస్సుతో ఆటో డ్రైవర్ల నష్టపోకుండా వారికి కూడా ఆర్థికసాయం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఇంటింటికి సంక్షేమం, వాడవాడల అభివృద్ధి కళ్ళ ముందే కనిపిస్తోందన్నారు. 16,347 ఉపాధ్యాయ పోస్టులకు మోగా నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు పూర్తి చేశామన్నారు. మరికొద్ది రోజులలో నియామక ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరావలి, షేక్ మస్తాన్ షరీఫ్, టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గట్టుపలి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరన్, మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ మన్నాన్ షరీఫ్, షేక్ రఫీ, గొట్టిపాటి జనార్దన్‌బాబు, కుమ్మెత కోటిరెడ్డి, శ్రీరామినేని ప్రసాద్, వడ్లమూడి కిషోర్, మాజీ కౌన్సిలర్ కదం నాగజ్యోతి, ఉడతా రాజ్యలక్ష్మి, నర్రా రజనీ మెగిలి పువ్వు నాగలక్ష్మి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, తిరుమలకొండ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి శ్రీరామరక్ష: ప్రత్తిపాటి

యడ్లపాడు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు సమర్థ నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం రాత్రి కారుచోలలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, రానున్న నాలుగేళ్ళలో చేయబోయే పనులు, అమలు చేయనున్న సంక్షేమ కార్యక్రమాలను గూర్చి ప్రజలకు వివరించారు. ఏడాది సుపరిపాలనలో ప్రజలకు ఒనగూడిన లబ్దిని తెలియచేసే కరపత్రాలను పంపిణీ చేశారు.

గత పాలకుల నిర్లక్ష్యంతోనే భూ సమస్యలు..

ఏడాది కాలంలో చేసిన మంచిని ప్రజలు గ్రహించాలని, జరగబోయే మంచిని స్వాగతించాలని ప్రత్తిపాటి సూచించారు. వైసీపీ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయకుంటే ప్రజలు తమ భూములపై హక్కులు కోల్పోయి రోడ్డునపడే వారన్నారు. భూముల రీసర్వే గురించి ప్రజలు భయపడాల్సిన పనిలేదని, గత పాలకులు చేసిన లోప భూయిష్టమైన సర్వే వల్ల సమస్యలు ఉత్పన్నమయ్యాయని వాటన్నింటినీ సరిచేస్తామన్నారు. 2019 ఎన్నికల్లో ముక్కు.. ముఖం తెలియని వారికి ఓటేసి తప్పు చేశారని, ఎక్కడి నుంచో వచ్చిన వారికి ఓట్లు వేయడం ఎంత వరకు సమంజసమో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. నియోజకవర్గంలోని పొగాకు నిల్వలన్నీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించే బాధ్యత తనదని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా తాగునీరు, విద్యుత్ స్తంభాలు, డ్రెయినేజి సమస్యలను ప్రత్తిపాటి దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

తల్లుల్లో ఆనందం: కోటేశ్వరరావు

రొంపిచర్ల, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం తల్లుల ఖాతాల్లోకి నగదు జమ చేయటంతో వారు ఆనందంగా ఉన్నారని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని తుంగపాడు, అన్నవరం గ్రామాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్ - 6 పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లెల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గాడిపర్తి సురేష్, కొల్లి బ్రహ్మయ్య, మొండితోక రామారావు, కుమ్మెత కోటిరెడ్డి, కొలికొండ కొండలు, ఏనుగంటి శివ నాగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

● నూజెండ్ల: నూజెండ్ల, ముప్పరాజువారిపాలెం గ్రామాల్లో శుక్రవారం టీడిపి నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు లగడపాటి వెంకటరావు, బచ్చు అంజిరెడ్డి, గంగినేని ఆంజనేయులు, బచ్చు అంజయ్య, మరిడి సురేష్, లగడపాటి సూరిబాబు, నిడమానూరి శ్రీను, వీర్ల వెంకట స్వామి, బేతపూడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



కారుచోలలో వృద్ధురాలిని పలకరించి సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

స్థానిక సంస్థల తీర్మానాలకు ప్రాధాన్యం ఇవ్వండి

జాతీయ సదస్సులో చిలకలూరిపేట చైర్మన్ షేక్ రఫాని



గురుగ్రామ్‌లో జరిగిన జాతీయ సదస్సులో మాట్లాడుతున్న చిలకలూరిపేట మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని

చిలకలూరిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు మౌలిక వసతులు, సదుపాయాల కల్పన కోసం సమావేశాలలో చేసి పంపే తీర్మానాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి, త్వరితగతిన పరిష్కార మార్గాలు చూపేందుకు చొరవ చూపాలని చిలకలూరిపేట మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని శుక్రవారం కోరారు. హర్యానాలోని గురుగ్రామ్‌లో భారత పార్లమెంటు ఆధ్వర్యంలో దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పట్టణ స్థానిక సంస్థల చైర్మన్‌లతో 'రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, దేశ నిర్మాణంలో పట్టణ, స్థానిక సంస్థల పాత్ర' అనే అంశంపై అవగాహన కల్పించడం కోసం జరుగుతున్న రెండురోజుల జాతీయస్థాయి సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ప్రజా ప్రయోజనార్థం చేసే తీర్మానాలను 2, 3 సంవత్సరాలు కాలయాపన చేయకుండా, ప్రతిఏటా వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టే నాటికి నిర్ణయాలు ఆయా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్నట్లయితే స్థానిక సంస్థలు బలోపేతం అవుతాయన్నారు. పట్టణాలు, మేజర్ పంచాయతీలు వేగంగా అభివృద్ధి చెందాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, ఉపాధి, పారిశ్రామిక రుణ కల్పనకు ఆయా మున్సిపాలిటీల మీద ఆర్థికభారం పడకుండా చూడాలని కోరారు. అభివృద్ధిలో ప్రజారోగ్యం, ప్రణాళిక విభాగానిది ముఖ్యమైన పాత్ర అని, వాటి పనితీరు ప్రభుత్వాల లక్ష్యాలకు తగినట్టుగా లేదన్నారు. పట్టణ ప్రణాళిక విభాగాల విధులు, నిర్వహణ విధానాలను పునః సమీక్ష చేయాలని కోరారు. అనంతరం చిలకలూరిపేట మున్సిపాలిటీకి సంబంధించిన పలు అంశాలను నివేదిక రూపంలో కేంద్ర మంత్రులకు అందచేశారు.

కొణిజేటి రోశయ్య సేవలు మరిచిపోలేనివి

● చీఫ్ విప్ జీవీ



కొణిజేటి రోశయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, తదితరులు

వినుకొండ టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా నరసరావుపేట రోడ్డులోని రోశయ్య విగ్రహానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన రాష్ట్రానికి చేసిన అభివృద్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో జీడీడీసీ బ్యాంక్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు గుడివాడ గుర్నాథం, టీడీపీ నాయకులు పీవీ సురేష్, పెండేల సురేష్, వెంకటరత్నం, నరసింహారావు, కరిముల్లా, పువ్వాడ కృష్ణ, బీజేపీ నాయకులు మేడమ్ రమేష్, బెల్లంకొండ, పెండెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేటలో పార్వతీదేవికి ఆషాడం సారె అందజేత

నరసరావుపేట రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఆషాడమాసం సందర్భంగా నరసరావుపేట పాతూరులోని గంగా పార్వతీ సమేత భీమలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో అమ్మవారికి ఆషాడం సారె అందజేశారు. కార్యక్రమంలో మద్ది అంజనీదేవి, ప్రవల్లిక రమాదేవి, గుండా పద్మావతి, తాటికొండ కుమారివాణి, బి.లక్ష్మి, మహిళా భక్తులు అమ్మవారికి సారె సమర్పించారు. దేవస్థానం ఈవో శ్యామల రఘునాథరెడ్డి, ఎం.బాలసుబ్రమణ్యం, టి.వెంకటేశ్వరరావు, కోట వెంకటేశ్వర్లు, కె.చెన్నకేశవులు, వెంకటేశ్వరరావు, పూజారి కుమార్, ప్రసాద్, అచ్యుత్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి

నరసరావుపేట టౌన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలోని కాపు సంఘం రాదారంగా మిత్రమండలి ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కోట సెంటర్, బరంపేట, గుంటూరు రోడ్డు, సాయినగర్, పల్నాడు బస్టాండ్ సెంటర్లలో రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో కాపు సంఘం అధ్యక్షుడు పోతుల శంకర్, అల్లంశెట్టి మోహనరావు, రాయల శ్రీనివాసరావు, రంగిశెట్టి రామకృష్ణ, ఇతిరాజు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో వంగవీటి మోహనరంగా జయంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, గురుజాల సమన్వయ కర్త కటికం అంకారావు, పట్టణ అధ్యక్షుడు జీవీఎస్ ప్రసాదు, రొంపిచర్ల మండల అధ్యక్షుడు ఎ.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: పట్టణంలో జనసేన ఆధ్వర్యంలో విశ్వనాథ్ థియేటర్ సెంటర్, అడ్డరోడ్డు సెంటర్‌లో మోహన రంగా విగ్రహాలకు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు తోట రాజా రమేష్, మండలనేని చరణ్ తేజ పాల్గొన్నారు. కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సాయి ప్రశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం విందు ఏర్పాటు చేశారు.

● వినుకొండ టౌన్: మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగా 78వ జయంతిని పట్టణంలో శృంగారపువనం వద్ద ఉన్న వంగవీటి విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు నాగశ్రీను రాయల్, టీడీపీ నాయకులు గంధం కోటేశ్వరరావు, ఆర్టీసీ నాయకులు ఆర్.శ్రీను, శింగంశెట్టి బాలగురవయ్య, నంది కొండరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాపు నాయకులు, జనసేన, కాపు యువత నాయకులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు.

డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా రైళ్లలో తనిఖీలు: ఎస్పీ

నరసరావుపేట లీగల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా రైళ్లలో పోలీసుల విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు ఎస్పీ కంచి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. నార్కోటిక్స్ పసిగట్టడంలో శిక్షణ పొందిన జాగిలంతో స్థానిక పోలీసులు, జీఆర్పీ, ఆర్పీఎఫ్, ఈగల్ సెల్ పోలీసులు సోదాలు నిర్వహించారు. భువనేశ్వర్ నుంచి నరసరావు పేట మీదుగా బెంగుళూరు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలులో, నరసరావు పేట నుంచి వినుకొండ వరకు 3వ తేదీన సోదాలు కొనసాగాయి. తనిఖీలలో పల్నాడు జిల్లా ఈగల్ సెల్ ఎస్‌ఐ శామ్యూల్ రాజీవ్, నరసరావుపేట ట్రాఫిక్ ఎస్‌ఐ వేణు, జిఆర్‌పీ ఎస్‌ఐ శ్రీనునాయక్, ఆర్పీఎఫ్ ఏఎస్ షేక్ సుభాని సిబ్బంది పాల్గొన్నారు.

సహకార వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలి: డిప్యూటీ రిజిస్ట్రార్

నరసరావుపేట రూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే సహకార రంగంపై అవగాహనను పెంచుకోవాలని డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ కె. తిరుపతయ్య అన్నారు 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవ కార్యక్రమం 4వ రోజు సందర్భంగా శంకర భారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో సహకార రంగంపై అవగాహన సదస్సును డి.లింగంగుంట్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు అధికారులు పాల్గొని విద్యార్థులకు సహకార రంగంపై పలు విషయాలను వివరించారు. కార్యక్రమంలో సబ్ డివిజనల్ సహకార అధికారి స్వర్ణ చిన రామిరెడ్డి, ఇంగ్లీషు ఉపాధ్యాయుడు పమ్మి వెంకటరెడ్డి, డి.రవికుమార్, సెక్రటరీ ఎం.రామాంజనేయులు, కంటు శ్రీనివాసరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



ఎంపీడీవో కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

బొల్లాపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల కేంద్రమైన బొల్లాపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అల్లూరి చిత్రటానికి ఎంపీపీ బత్తి రాములు, ఎంపీడీవో పీ సీతారామయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామరాజు పోరాట పటిమను, త్యాగ నిరతిని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో లక్ష్మణ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: పట్టణంలో పలుచోట్ల శుక్రవారం మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పుల్లారావు ముఖ్యఅతిథిగా పాల్గొని అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మునిసిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ పి శ్రీహరిబాబు డీఈ అబ్దుల్ రహీం, రెవెన్యూ ఆఫీసర్ పి సుబ్బారావు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గిరిబాబు, మేనేజర్ మొహిద్దీన్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ చేరెడ్డి రమణారావు తదితరులు సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నరసరావుపేట సెంటర్లోని అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

● నూజెండ్ల: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, కంచర్ల సుబ్బరామయ్య, భారతి, మోహన్, నాగూర్‌లాల్, ఉపాధి హామీ, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో స్థానికులకే ప్లాట్లు కేటాయించాలి

● ప్రత్తిపాటికి కార్మికుల వినతి

చిలకలూరిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట ఆటోనగర్‌లో 318ప్లాట్లకు డీడీలు కట్టిన స్థానికులకే ప్లాట్లు కేటాయించాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు కార్మికులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో ప్రత్తిపాటిని కలిసి స్థానికేతరులకు ప్లాట్లు ఇస్తే సమస్యలు వస్తాయని, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఆటోనగర్ కార్మికులు, మోటార్ వర్క్స్ వెల్ఫేర్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ గతంలో జరిగిన కేటాయింపుల ప్రకారమే ప్లాట్లు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టి పిచ్చిచెట్లను తొలగించాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలని, అదనంగా 3.50 ఎకరాలు భూమిని కేటాయించాలని, ఎస్సీ ఎస్టీల ప్లాట్లు వారే వినియోగించుకునేలా చూడాలని కోరారు. దీనిపై ప్రత్తిపాటి ఏపీఐఐసీ డైరెక్టర్ అభిషేక్ చక్రవర్తితో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం కార్మికులతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఆటోనగర్ లో 2014-19 మధ్య అరు లైన కార్మికులకు ప్లాట్లు కేటాయించి, అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వం ఆటోనగర్‌ను పూర్తిగా నిర్లక్ష్యంచేసి, కనీస వసతులు కూడా లేకుండా చేసి, కార్మికుల్ని కష్టాలపాలు చేసిందని ప్రత్తిపాటి ఆరోపించారు. ప్రత్తిపాటిని కలిసిన వారిలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు, సాంబశివరావు (బుజ్జి మేస్త్రీ), కొండలు, నబీఖాన్, టింకర్ బాబు ఉన్నారు.

జాబ్ మేళాలో ఉద్యోగాలకు వంద మంది ఎంపిక

చిలకలూరిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సేవా సంస్థ ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ ప్రాంగణంలో ఉన్న ఏఎంజీ ఐటీఐ కళాశాలలో శుక్రవారం జరిగిన జాబ్‌మేళాలో వందమందికి ఉద్యోగాలు లభించాయి. జాబ్ మేళాకు 15 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఎలక్ట్రీషియన్, సివిల్, మోటార్ మెకానిక్, వెల్డర్ తదితర ట్రేడ్లకు చెందిన 200మంది పైగా అభ్యర్థులు జాబ్‌మేళాకు హాజరయ్యారు. అమరరాజాకు 30మంది, ఎల్‌అండ్‌టీకు 10మంది, ఎల్జీ సర్వీసెస్‌కు 10మంది, క్యాప్టన్ కన్సల్టెన్సీకి 15మంది, డైకిన్‌కు 10మంది, ఎన్‌ఎస్‌ఎల్ టెక్స్‌టైల్స్‌కు 10మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఆయా కంపెనీల వారు నియామక పత్రాలను అందచేశారు. ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి ఆధ్వర్యంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మణి దీపక్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బనకచర్ల ప్రాజెక్టుపై యాభైశాతం సర్వే పూర్తి

● ఎంపీడీవో సీతారామయ్య

బొల్లాపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టుపై 50శాతం గ్రామాల్లో సోషల్ ఎకనామిక్ సర్వే పూర్తయినట్టు ఎంపీడీవో పీ సీతారామయ్య శుక్రవారం తెలిపారు. అయ్యన్నపాలెం, మేళ్ళవాగు, గరికపాడు, రేమిడిచర్ల, గుమ్మనంపాడు, చక్రాయపాలెం గ్రామాల్లో మొత్తం 6,909 గృహాలకు గాను 3,815 గృహాలు పూర్తయ్యాయని, 3,094 సర్వే చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పీ సీతారామయ్య, ఇరిగేషన్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ఈయూ కార్మికుల ఆందోళన

చిలకలూరిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక బస్ స్టేషన్ ఆవరణలో గేట్ మీటింగ్ పెట్టి నిరసన కార్యక్రమం నిర్వహించారు. డిపో యూనియన్ సెక్రటరీ అద్దంకి వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి ముప్పా సుబ్బారావు, ఎస్కే సైదావలి, థామస్, లక్ష్మి, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

● వినుకొండ టౌన్: సమస్యలను పరిష్కరించాలని వినుకొండ ఆర్టీసీ బస్టాండ్‌లో ఈయూ నాయకులు శుక్రవారం దర్నా చేపట్టారు. కార్యక్రమంలో జోన్ 3 అధ్యక్షుడు రమేష్, పల్నాడు జిల్లా యూనియన్ అధ్యక్షుడు ఖాజా, డిపో కార్యదర్శి సాంబశివరావు, జి.వెంకటేశ్వర్లు, పాపయ్య, టీ రాంబాబు, శివా నాయక్, లక్ష్మణబాబు, కేఆర్ నాయక్, జానీ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారుడుకి రోటరీ క్లబ్ ఆర్థికసాయం

వినుకొండ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో రాణిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినుకొండకు చెందిన నాగళ్ళ మంజునాథ్ అనే క్రీడాకారుడికి రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ సభ్యులు వెల్లటూరు రోడ్డులోని ఎంఎస్ ఎలక్ట్రికల్స్‌లో శుక్రవారం రూ.20వేల రూపాయలు అందచేశారు. కార్యక్రమంలో నూతన కార్యదర్శి షేక్ బాజీ, పొత్తూరి నవీన్ సుధాకర్, పెనుగొండ శ్రీనివాసరావు, ఆలా శ్రీనివాసరావు, చిరుమామిళ్ల కోటేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, గుత్తా గురునాథం, జాలాది నాగప్రసాద్, కూచి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

చిలకలూరిపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వివేకానందుని 123వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కాపు వెంకట్రావు నిరుపేద ఇంటర్ విద్యార్థినికి రూ.20 వేల ఆర్థికసాయం అందచేశారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, మందులు పంపిణీ చేశారు. వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు వీవీ సత్యనారాయణ, సమితి నాయకులు కాపు వెంకట్రావు, కె.రామబ్రహ్మం, పి.రామమూర్తి, శ్రీనివాస్‌సింగ్, మేళ్లచెరువు రామచంద్రగోపాల్, ఎన్.జగన్మోహనరావు, అనిల్ తదితరులు పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్ వద్ద ఉన్న వివేకానందుని విగ్రహానికి నివాళులర్పించారు.